జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 9 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# 10 నుంచి పోరుబాటకు జగన్

- ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది.
- ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ
- ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది. ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని




## ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

- ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం
- ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి.
- గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్టు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.

## రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్



- రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం
- 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు

**అనంతపురం**

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం - మిగతా3లో

# నకిలీ మద్యంపై ఉక్కుపాదం


- రాష్ట్రంలో ఆ మద్యం ఎక్కడా కనిపించకూడదు
- తయారీదారులను ఏమాత్రం ఉపేక్షించొద్దు
- మద్యంపై ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పోలీసు, ఎక్సైజ్ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, మహానగర్**

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని ఏమాత్రం ఉపేక్షించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నకిలీతో ప్రజల ప్రాణాలు హరించే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అలాంటి మద్యం తయారీ కేంద్రాలుగానీ, తయారుచేసే వ్యక్తులు కూడా ఉండకూడదని స్పష్టంచేశారు. నకిలీ మద్యం వ్యవహారంపై పోలీసు, ఎక్సైజ్ శాఖలతో బుధవారం సచివాలయంలో సమీక్షించారు. ములకలచెరువు కేసులో ఇప్పటివరకూ 21 మందిని నిందితులుగా గుర్తించామని, అందులో ఇప్పటివరకూ 12 మందిని అరెస్టు చేశామని అధికారులు వివరించారు. ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావు లావాదేవీలు, వ్యాపారాలపై విచారణ చేస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నంలో దొరికిన నకిలీ మద్యం వ్యవహారంలో 12 మందిని నిందితులుగా గుర్తించి, ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఎంకు వివరించారు. - మిగతా2లో

## 'అమెరికా' ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?



- '26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి
- ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు
- ఆ సమయంలో హెూంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు.
- మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట



# బాణసంచా పేలుడుకు ఏడుగురు బలి

- కోనసీమ జిల్లా రాయవరంలో విషాదం.. మృతుల్లో తయారీ కేంద్రం యజమాని
- దీపావళి ఆర్డర్ల కోసం పనులు చేస్తుండగా నిప్పురవ్వలు ఎగసిపడి పేలుళ్లు
- ఆరుగురు అక్కడికక్కడే సజీవ దహనం.. చికిత్స పొందుతూ మరో కూలీ మృతి
- మృతుల్లో నలుగురు మహిళా కూలీలూ.. బాధాకరం: మోదీ.. ఆదుకుంటాం: పవన్

**అమలాపురం/మండపేట/రాయవరం**

బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలోని బాణసంచా తయారీ కేంద్రంలో బుధవారం భారీ విస్ఫోటనం సంభవించింది. దీపావళి ఆర్డర్ల కోసం పనిచేస్తున్న ఏడుగురు కూలీలు సజీవ దహనమయ్యారు. పండగ దగ్గర పడటంతో తానే దగ్గరుండి పనులు చేయిస్తున్న యజమాని సైతం ఈ ప్రమాదంలో మృత్యువాతపడ్డారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. విస్ఫోటనం ధాటికి తయారీ కేంద్రంలోని గోడ కూలిపోయింది. పేలుడు తీవ్రతకు సమీపంలోని గృహాలు కంపించిపోయాయి. వివరాల్లోకి వెళితే.. రాయవరం శివారు ప్రాంతంలో తొమ్మిది దశాబ్దాలుగా శ్రీలక్ష్మీగణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్స్ పేరుతో బాణసంచా తయారీ కేంద్రం నడుస్తోంది. వివిధ జిల్లాలతోపాటు ఇతర రాష్ట్రాలకు సైతం ఇక్కడి నుంచి దీపావళి సామగ్రి తరలిస్తుంటారు. ఎప్పుడూ 40 మందికి పైగానే కూలీలు పనిచేస్తుంటారు. అయితే, మధ్యాహ్నం భోజన విరామ సమయం కావడంతో చాలామంది భోజనానికి వెళ్లారు. దీంతో భారీగా ప్రాణనష్టం తప్పింది. యజమాని వెలుగుబంట్ల సత్యనారాయణమూర్తి అలియాస్ సత్తిబాబు పర్యవేక్షణలో ప్రమాద సమయంలో ఏడుగురు పని చేస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. చిచ్చుబుడ్డు తయారుచేసి శాంపిల్‌గా దానిని వెలిగించారు. అది మండిన వెంటనే నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయి. తయారీ కేంద్రంలోనే స్టాకు పాయింట్ కూడా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. చూస్తుండగానే తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం చోటుచేసుకుంది. మంటలు అలుముకోగానే.. లోపలకు వెళ్లి సరుకును బయటకు తీసుకువచ్చేందుకు - మిగతా2లో



## ప్రకృతి వైపరీత్యాల వేళ ఎస్ఐఆర్ ఎలా సాధ్యం?

- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- "ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలని ఎన్నికల కమిషన్‌పై భాజపా అగ్రనాయకత్వం ఒత్తిడి తెస్తోంది
- ఆ పార్టీ నేతలు ఇక్కడకు వచ్చి సమావేశాలు పెడుతున్నారు
- రాష్ట్రంలో ఓటరు జాబితా నుంచి లక్షలాది పేర్లను తొలగిస్తామని చెబుతున్నారు.

5లో

# చేతి వృత్తులు నేర్చుకొని మహిళలు స్వశక్తిమంతులు కావాలి



**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 08** రెడ్ క్రాస్ ఆద్వర్యంలో కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లో నిర్వహిస్తున్న టైలరింగ్ సెంటర్లో టైలరింగ్ నేర్చుకున్న నలభై మంది మహిళలకు సర్టిఫికెట్లను వెల్దుర్తి డిప్యూటీ ఎమ్మార్వో గురుస్వామి రెడ్డి చేతులమీదుగా ఎమ్మార్వో కార్యాలయం లోని మీటింగ్ హాల్లో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మేనేజింగ్ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎమ్మార్వో గురుస్వామి రెడ్డి మాట్లాడుతూ మహిళలు చేతి వృత్తులు నేర్చుకోవడం ద్వారా తమ జీవితంలో కఠిన పరిస్థితికి గురికాకుండా జీవించగలుగుతారని సొంతంగా సంపాదించుకుని కుటుంబానికి ఆసర అవుతారని టైలరింగ్ వృత్తిలో ప్రతిభ ఎంతుంటే సంపాదన అంతా వుందని , రెడ్ క్రాస్ ఆద్వర్యంలో మహిళలకు టైలరింగ్ నేర్పించే మంచి సెంటర్ నడపడం చాలా అభినందించదగ్గ విషయం అని తెలిపారు. వీటికి కృషి చేస్తున్న , రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మాజీ ట్రెజరర్ జే.రఘునాథ్ రెడ్డి ని, వెల్దుర్తి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మెన్ పోతులూరి ఆచారిని వెల్దుర్తి డిప్యూటీ ఎమ్మార్వో గురుస్వామి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆద్వర్యంలో జరిగే మంచి కార్యక్రమాలకు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు గోవిందరెడ్డి ఆశీస్సులు ఉన్నాయని తెలిపారు. గత 26 సంవత్సరాలుగా తాను రెడ్ క్రాస్ లో సేవ చేస్తున్నానని, రెడ్ క్రాస్ ద్వారా వెల్దుర్తిలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని ముఖ్యంగా వెల్దుర్తిలో రెడ్ క్రాస్ కు సొంత భవనం రాయలసీమలోనే సబ్ బ్రాంచ్ స్థాయిలో మొదటిదని తెలిపారు. మహిళలకు అనేక సంవత్సరాల నుండి టైలరింగ్ లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు ఇస్తున్నామని ఇక్కడ టైలరింగ్ నేర్చుకున్న ఎంతో మంది యువతులు తమ జీవితాలలో గొప్ప స్థాయికి ఎదిగారని నేడు నేర్చుకుంటున్న వారు కూడా గొప్పగా రాణిస్తారని తెలిపారు.ఇంకా మహిళలకు చేతివృత్తులలో శిక్షణ ఇప్పించే ప్రోగ్రామ్స్ తేవడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి డిప్యూటీ ఎమ్మార్వో గురుస్వామి రెడ్డి రెడ్ క్రాస్ గౌరవ సభ్యులు జూలకంటి రఘునాథ్ రెడ్డి వెల్దుర్తి మండల సబ్ బ్రాంచ్ ఛైర్మెన్ పోతులూరి ఆచారి పరమేష్ , చంద్ర శేఖర్ , సుంకన్న, శివ కుమార్ సభ్యులు మరియు టైలరింగ్ టీచింగ్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# నేటి యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి




**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 08** విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని అపెక్స్ హాస్పిటల్ డాక్టర్ రమణలి పిలుపునిచ్చారు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపుమేరకు సర్దార్ భగత్ సింగ్ జయంతి వారోత్సవాల సందర్భంగా స్టాప్ డ్రగ్స్ - స్టార్ట్ స్పోర్ట్స్"అనే నినాదంతో వాల్ పోస్టర్లను జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న, నగరనాయకులు చంటి అంజి లతో కలిసి,డాక్టర్ రమణలి గారు ఆవిష్కరించారు ఈ సందర్భముగా డా,రమణలి గారు మాట్లాడుతూ యువజన త్యాగానికి, ధైర్యానికి ప్రతీక షాహిద్ భగత్ సింగ్ అసమానతలపై ఎగసిపడిన విప్లవ పతాకం! ఆనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ తెల్లదొరలపై ఆయన చేసిన తిరుగుబాటు యావత్ భారత దేశాన్ని ఆకర్షించింది భారత మాతా దాస్యసుఖాలకు తెంచేందుకు 23 ఏళ్ల వయస్సులో నవ్వుతూ ఊరి కొయ్యలను ముద్దాడి, సామ్రాజ్య,మతోన్మాద వ్యతిరేక పోరాటాలకు భావి తరాలకు దిక్సూచిగా నిలిచిన జ్వలించే నిప్పు కణిక భగత్ సింగ్ అని అటువంటి భగత్ సింగ్ అడుగుజాడలలో నేటి యువత మత్తు పదార్ధాలకు, చెడు వ్యసనాలకు దూరంగా నడుస్తూ దోపిడి, కులమత రహిత సమసమాజ నిర్మాణంలో యువత కంకణ బద్ధులు అవ్వాలని యువతకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర కార్యదర్శి బిషన్న లు మాట్లాడుతూ నేడు దేశంలో 30 శాతం ఉన్న యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున తరుణంలో యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందకపోయినా, నేడు కళాశాల స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు అలాగే పట్టణ ప్రాంతం నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా మాదక ద్రవ్యాలు అందుబాటులోకి రావడం నేడు పాలకులు సిగ్గు పడాల్సిన అంశం అని నేటి యువత మత్తు పదార్ధాలకు బానిసలై నిరస్యంలో యువత నిర్వీర్యం అవ్వడం ఆందోళన చెందాల్సిన అంశం అని ఆందోళన వ్యక్తం చేశారు,140 కోట్ల మంది జనాభాలో అధికముగా యువత ఉన్న భారత దేశం నేటికి అంతర్జాతీయ స్థాయిలో క్రీడలో రాణించలేక పోవడం,ఒలంపిక్స్ వంటి క్రీడల్లో పతకాల పట్టికలో మన స్థానం మాత్రం భూతద్దంలో పెట్టి వెతకాల్సిన పరిస్థితి ఉందని యువతను క్రీడలలో పోత్సహించడం ద్వారా వారికి క్రీడలకు మౌలిక సదుపాయాలు కల్పించక పోవడం పాలకుల నిర్లక్ష్యం వల్లే అని ఇప్పటికైనే ప్రభుత్వలు స్పందించి మాదక ద్రవ్యాలు నిరోధించి యువతను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. అలాగే అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ యాక్ట్ ( బిఎన్ఈజిఏ ) అమలులోకి తీసుకురావాలని భగత్ సింగ్ స్పూర్తితో దేశ వ్యాప్త ఉద్యమానికి ఎఐవైఎఫ్ ఇప్పుకికే నాంది పలికింది అని భవిష్యత్తులో పాలకుల మెడలు వంచి యువత తమ హక్కులను కాపాడుకొనే బాధ్యత నేటి యువతపై ఉన్నది అని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రీయ పోషణ మాసం కలుగోట్ల గ్రామంలో అంగన్వాడి 3వ సెంటర్లో

ఐసిడిఎస్ సిడిపిఓ లూక్ సార్ ఆధ్వర్యంలో

**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 08** వెల్దుర్తి ప్రాజెక్టు రామలకోట సెక్టర్ లోని కాలుగొట్ల గ్రామపంచాయతీ అంగన్వాడి 3 సెంటర్లకు సంబంధించి ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం ప్రోగ్రాము, ఈరోజు సబ్జెక్టు ఐవై సిఎఫ్ ఇన్ఫాంట్ యంగ్ చైల్డ్ ఫీడింగ్ ప్రాక్టీసెస్ తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు గురించి గర్భవతులకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లల తల్లులకు, పేరెంట్స్ కు, 1000 డేస్ కేర్ గురించి ప్రాజెక్టు సిడిపిఓ లూక్ గారు ,సూపర్వైజర్ శ్రీదేవి గారు వారికి వివరించారు,ఆకుకూరలు కూరగాయలు, చిరుధాన్యాలు, ప్రతిరోజు భోజనంలో భుజించాలని,ఆరు నెలల్లో ఆరు నెలల లోపు పిల్లలకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అంగన్వాడి కేంద్రంలో,అన్నప్రాసన ప్రోగ్రాం నిర్వహించి,ఏడో నెల నుండి బిడ్డలకు,ఇవ్వవలసినటువంటి అదనపు ఆహారం గురించి, బాలామృతం ఏ విధంగా పెట్టాలనే విషయము,గర్భవతులు బాలింతలు తీసుకోవాల్సిన టువంటి జాగ్రత్తలు, ఆరోగ్య తనిఖీలు ఐరన్, పండ్లు ఆకుకూరలు కూరగాయలు ప్రతిరోజు భుజించాలని తల్లులకు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని. నిర్వహించారు. మెర్సీ,జయశ్రీ,సురేష్ హారిక, శ్వేత, మధు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి జాగ్రత్తగాపిల్లలను చూసుకోవాలని ప్రతి సంవత్సరం పోషణ మాసం ఉత్సవము కార్యక్రమాన్ని నిర్వహించు చున్నామని, తల్లులకు గుర్తు చేయడానికి, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నా మని. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వారు తెలియజేశారు. బిడ్డలకు బీసీజీ టీకా తో పాటు, టి పి టీకాలు పోలియో పోలియోచుక్కలు మీజిల్స్ వేయించాలని, ఒకటిన్నర సంవత్సరానికి డిప్యూటీ ఒకటిన్నర సంవత్సరానికి డీటీపీ బూస్టర్ వేయించాలని, రెండు సంవత్సరాల లోపల పిల్లలకు మెదడు అభివృద్ధి చెందుతుందని, కావున బిడ్డలకు, ఏడో నెల నుండి అదనపు ఆహారం ఇవ్వాలని వారికి సిడిపిఓ గారు తెలియజేశారు గర్భవతులు నాలుగు నెలలు వచ్చే ఉన్నప్పటికీ రిజిస్టర్ చేయించుకోవాలని, అప్పటినుండి ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో, అదనపు బాల సంజీవిని కిట్లు, రైసు, రైసు, దాలు ఆయిలు,ఎగ్స్, మిల్క్, ప్రతిరోజు భుజించాలని, ప్రతి నెల పిల్లలకు బరువులు ఎత్తులు వేయించాలని, గర్భవతులు కూడా ప్రతి నెల బరువులు వేయించుకోవాలని ఆమె చెప్పారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు, నెయ్యి కంపల్సరిగా,ఉండాలని, ప్రతిరోజు హ్యాండ్ వాష్,వంట చేసేముందు వంట చేసిన తర్వాత, భోజనం చేయకముందు భోజనం చేసిన తర్వాత,రోజు పాలు గుడ్డు కూడా,ఇవ్వాలని, ఈ ప్రోగ్రాంలో కందలు తండ్రులు కూడా కంపల్సరీ పాల్గొనాలని కూడా మీరు ఇంటికి వెళ్ళాక మీ భర్తలకు ఈ విషయాలన్నీ తెలియజేయాలని సూపర్వైజర్ శ్రీదేవి గారు తెలియజేశారు అంగన్వాడి టీచర్లు కామేశ్వరి, శాంత, లక్ష్మీదేవి,హెల్పర్లు నాగేంద్రమ్మ, రాధిక, మహేశ్వరీ, గర్భవతులు బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లులు ప్రజలు పాల్గొన్నారు.



## కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం..

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామన్నారు.

## టీడీపీ నేతల మధ్య సమన్వయం కరువు

**గుంటూరు :** తెలుగుదేశం పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం సక్రమంగా పనిచేయడం లేదా? పార్టీ కార్యాలయం వల్లనే పార్టీ ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతుందా? నేతల మధ్య సమన్వయం లేకపోవడానికి కూడా పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం అనుసరిస్తున్న మెతక వైఖరి అని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు చేతుల్లోకి తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత 1995 నుంచి ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఏం మాట్లాడాలన్నా అది ముందు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాల్సి ఉండేది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో ఉన్న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మీడియా సమావేశం పెట్టాలన్నా, లేకపోతే అసెంబ్లీ సమావేశాల్లో ఏ విషయాలను అయినా ప్రస్తావించాలన్నా ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించాల్సి వచ్చేది. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే... ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే లైబ్రరీలో అన్ని అంశాలకు సంబంధించిన విషయాలు.. అసెంబ్లీ చట్టాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమయ్యేది. నాడు దేవేందర్ గౌడ్ నుంచి కింది స్థాయి నేత వరకూ లైబ్రరీకి వెళ్లే అలవాటు ఉండేది.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి, పదిమందికి ఉపాధి కల్పించాలి.



**ప్రజాజ్యోతి న్యూస్ కర్నూలు అక్టోబర్ 08** యువత ఉద్యోగ అవకాశాల గురించి కాలయాపన చేయకుండా ఏ వ్యాపారంలోనైనా అనుభవం ఉంటే, ఆ వ్యాపారాలలో స్థిరపడి మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న అక్షర ఫ్లెక్సీ ప్రింట్ అవుట్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ రెడ్డినీ ప్రత్యేకంగా అభినందించిన పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి. కర్నూల్ పట్టణంలోని బిర్లా కాంపౌండ్ సమీపంలో శశికాంత్ ప్లాజా లో అక్షర ఫ్లెక్సీ ప్రింటింగ్ నూ పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రారంభిచారు. అనంతరం గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ అధునాతన ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషన్ ద్వారా అతి తక్కువ సమయంలో ఎక్కువ ఫ్లెక్సీలు, హెూడింగ్ ఫ్లెక్సీలు ప్రింటింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఈ సదా అవకాశాన్ని కర్నూల్ పట్టణ ప్రజలు గ్రామీన ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జూటూరు విజయభాస్కర్ రెడ్డి మంజునాథ్ బోర్వెల్స్ హరినాథ్ రెడ్డి పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గుర్రంకొండ లోని ఎమ్మార్వో ఈమెకార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్.




**గుర్రంకొండ, అక్టోబర్ 08 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ గుర్రంకొండ లోని రేషన్ షాప్/ చౌక ధర దుకాణం నెంబర్ 03ను మరియు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ చౌక ధర దుకాణానికి ఎంత మంది వస్తున్నారు, సరుకు సరిగా వస్తోందా లేదా వంటి ప్రశ్నలు అడిగి చౌకధర దుకాణం లో పనిచేస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం గుర్రంకొండ మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, తదితరులతో పిజిఆర్ఎస్, రీ సర్వే, పౌరసరఫరాలు, తదితర అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు.

## శ్రీ మంజీరా హాస్పిటల్ ను నూతనంగా ప్రారంభించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ....







**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 08** కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్ లో మంజీరా హాస్పిటల్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ అరుణ మాట్లాడుతూ 24 గంటలు ఆర్థోపెడిక్ సర్వీసెస్లు అన్ని ఎమర్జెన్సీ కేసులు చూడబడ తాయన్నారు. అంతేకాకుండా హాస్పిటల్లో ప్రముఖ వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. కావున ప్రజలు మన హాస్పిటల్ కి వచ్చి మంచి వైద్యము ను పొందాలన్నారు. వారి ఆరోగ్యాలను తక్కువ జబ్బు ఉన్నప్పుడే చూపించుకోవాలి మనిషి ప్రాణం విలువైనది డాక్టర్ గారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## వాల్మీకి ఆలయ నిర్మాణానికి విరాళం



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 08** కల్లూరు మండలంలో కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత లక్ష్మీపురం గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా గ్రామంలో శోభ యాత్రలో పాల్గొని మహర్షి వాల్మీకి ఆలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు.ఈ సందర్భంగా కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మనిషి ఏ విధంగా ఉండాలో ఉండకూడదో ఆయన రామాయణ గ్రంథం రచన ద్వారా సమాజానికి సందేశాన్ని ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నారాయణరెడ్డి,సత్యం రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు పుల్లారెడ్డి ,గ్రామ పెద్దలు,యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల వ్యాప్తంగా ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో కురిసిన భారీ వర్షాల వలన మండలంలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ,దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50 వేల పరిహారం ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములు రైతు సంఘం మండల కార్యదర్శి వి. కొండారెడ్డి లు డిమాండ్ చేశారు... బుధవారం నాడు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల బృందం మండలంలోని ముక్కెళ్ల, మారెళ్ళ,పెండేకల్లు గ్రామాలలో పంటల పరిశీలన చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ముఖ్యంగా ఆగస్టు ,సెప్టెంబర్ మాసాలలో అల్పపీడనాలు ,,తుఫాన్ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వలన మండలంలోని పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు . అధిక వర్షాలతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దిగుబడి వచ్చే సమయంలో చేతికి వచ్చిన పంట రైతుల కళ్ళముందే ఎండిపోతుందని, పంట రాలిపోతుందని పేర్కొన్నారు,ఇప్పటికే పండిన ఉల్లి, టమోటా పంటలకు సరైన ధర లేక రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని ముల్గే నక్క పై తాటికాయ పడ్డ



చందంగా అతివృష్టి వలన టమోటా ఆముదం కంది పత్తి సజ్జలు వంటి పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు మండలంలో విస్తారంగా రైతాంగం ఆశతో విస్తృతంగా సాగు చేశారని తీరా పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాల వలన చేతికొచ్చిన పంట కళ్ళముందే రాలిపోతుంటే రైతుల ఆవేదన వర్ణనాతీతమని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు మండలంలో వెంటనే రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు యంత్రాంగం కదిలి నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయంగా పరిహారం అందే టట్లుగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రైతు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రంగరాజు, సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, గంగాధర తదితరులు పాల్గొన్నారు

# పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న యూనివర్సిటీ అధికారులు





రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి ఉత్తర్వులను బేకతరూ చేస్తున్న యూనివర్సిటీ అధికారులు

కోర్సు పూర్తి చేసిన విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ ఇవ్వాలని వై వి యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు వినతిపత్రం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు

**వైఎస్ఆర్ కడప జిల్లా (అక్టోబర్ 08 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** యోగివేమన విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా యూనివర్సిటీ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు మండిపడ్డారు. స్థానిక యోగి వేమన విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సకాలంలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇచ్చి ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశం కల్పించాలని రిజిస్టర్ పద్మ మేడం గారికి వినతిపత్రం విద్యార్థులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినప్పటికీ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు మాత్రం ఆ ఉత్తర్వులను విస్మరించి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయి అని వారు అన్నారు .దీనితో విద్యార్థులకు తమ భవిష్యత్తు ఏమవుతుందో అనే ఆందోళనకు గురై చాలామంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వెళ్ళిపోతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉత్తర్వుల ప్రకారం విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్స్ ఇచ్చి వారి యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను దోచుకోవడమే చంద్రబాబు జీవిత పాలన

**నకిలీ మద్యాన్ని ప్రజల్లోకి వదిలి 100 రూపాయలు దోచుకోంటున్నారు**

**వైయస్సార్సీపి రాష్ట్ర అధికారి ప్రతినిధి రెడ్డప్ప గారి రమేష్ రెడ్డి**




**రాయచోటి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పేద విద్యార్థులకు ఖరీదైన వైద్య విద్యనుపేద విద్యార్థులకు ఖరీదైన వైద్య విద్యను జగన్మోహన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను దోచుకోవడమే చంద్రబాబు జీవిత పాలన.పేద ప్రజల సంక్షేమం కోసం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పెట్టుబడి అవసరం. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వేలాది బెల్టు షాపులు పెట్టి ప్రజలను దోచుకుంటున్నారు.కేవలం బాటిల్లు, స్టిక్కర్లకు 5 రుపాయల ఖర్చుతో ఎలాంటి ప్రమాణాలు లేని ప్రజల ఆరోగ్యంతో చెలగాడమడే నకిలీ మద్యాన్ని ప్రజల్లోకి వదిలి 100 రూపాయలు దోచుకోంటున్నారు. చంద్రబాబు సంపద సృష్టి ఎలా ఉందంటే జీవిత ప్రమాణాలు దెబ్బతీసే అనుమతులు లేని కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు దోచుకోవడం దాచుకోవడం లాంటిదే.గతంలో పక్క రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుంచి లిక్కర్ రాష్ట్రంలోకి వస్తే కేసులు పెట్టి నియంత్రించిన పరిస్థితులు. నేడు సొంత రాష్ట్రంలోనే తెలుగుదేశం కుటీర పరిశ్రమలు బయటపడుతున్నాయి. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ చంద్రబాబు చక్రవ్యూహంలో ఇరుక్కుని మూగబోయి కనపడకుండా పోయాడుప్రజా సమస్యలు మాట్లాడేందుకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం ఇది.టిడిపి అవినీతి అక్రమాలు అరాచకాలు దౌర్జన్యాలు అసెంబ్లీలో ప్రశ్నిస్తారనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదుగతంలో తీసుకోవల్లా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది, ప్రస్తుతం ఉచిత ఇసుక పేరుతో ప్రభుత్వానికి ఆదాయం లేకుండా రోజుకు వేలాది ట్రిప్పర్ లను ప్రక్క రాష్ట్రలకు తరలించి అమ్ముకుంటున్నరు. చంద్రబాబు నాయుడు పాలన ధృతరాష్ట్ర పాలన.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

ఉత్తమ సేవలతోనే వారికి సమాజంలో గుర్తింపు

డిఇఓ సుబ్రహ్మణ్యం వెల్లడి

**రాయచోటి అక్టోబర్ 08 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ చెందిన గడ్డం భయారెడ్డికి బుధవారం ఉదయం పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనను మెరుగు పరచుకోవాలన్నారు. గర్ల్స్ హైస్కూల్ అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసిన భయా రెడ్డి సేవలు మరువలేమన్నారు. పాఠశాలకు వారు అందించిన సేవలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎల్లకాలం గుర్తుంచుకుంటారన్నారు. అనంతరం డీఈఓ తోపాటు ఉపాధ్యాయుల బృందం దుశ్శాలవులతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి భయరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుని సైరాబాను, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, చిన్నపిల్లల వైద్యులు భయారెడ్డి, డిసిఇబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## చెకుముకి సైన్స్ సంబరాలగోడపత్రిక ఆవిష్కరణ


విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించాలి

డీఈవో సుబ్రహ్మణ్యం సూచన



**రాయచోటి అక్టోబర్ 08 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** విద్యార్థుల్లో శాస్త్రీ ఆలోచన దృక్పథం పెంపొందించడానికి చెకుముకి సైన్స్ ప్రతిభాపరీక్ష ఉపయోగ పడుతుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు.బుధవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులతో కలిసి చెకుముకి సంబరాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి చెకుముకి సైన్స సంబరాలు తోడ్పడతాయన్నారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తప్పనిసరిగా ఈ సంబరాల్లో పాల్గొనేటట్లు చొరవ చూపాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ జిల్లాలోని 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు సైన్స్ సంబరాలు పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ సంబరాలు పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18, మండల స్థాయిలో నవంబర్ 1, జిల్లా స్థాయిలో నవంబర్ 23, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మీ%శ్రీ% కమిటీ సభ్యులు ప్రకాష్ రెడ్డి డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, ఐఈడి కోఆర్డినేటర్ జనార్ధన్, ప్రధానోపాధ్యాయులు శివయ్య, రెడ్డన్న , చేతి వ్రాత నిపుణులు రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి,అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి టౌన్, ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు బుధవారం జరిగిన రామాపురం మండలం, హసనాపురం గ్రామం, వసంతవాండ్ల పల్లెకు చెందిన వసంత శ్రీనివాసులు రెడ్డి, మౌనికల వివాహ వేడుకల్లో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాంప్రదాయ బద్ధంగా వివాహం చేసుకొన్న నూతన దంపతులకు శు భాకాంక్షలు తెలియజేశారు


## ప్రధానికి కేపీయస్ అధినేత శ్రీహర్ష లేఖ



**ప్రజాజ్యోతి న్యూస్ కర్నూలు అక్టోబర్ 08** గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి హామీ ఇవ్వాలని విజ్ఞాపన ప్రాజెక్టు నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాల వివరణ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష బుధవారం లేఖ రాశారు. ఈ నెల 16న ప్రధానమంత్రి కర్నూలు జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ, తొలి అధికారిక పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇది జిల్లా చరిత్రలో నిలిచిపోయే చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. అయితే ఇది సాధారణ పర్యటనలాగ మిగిలిపోకూడదని, జిల్లా ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా ఉండాలని సూచించారు. దశాబ్దాల కలగా ఉన్న, జిల్లా గుండెకాయలాంటి గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణంపై వాగ్దానం చేయాలని విజ్ఞప్తి చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు ద్వారా కర్నూలు నగర ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం లభించడమే కాకుండా,జిల్లా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుబాటులోకి వస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన జలవనరులు లభిస్తాయని లేఖలో శ్రీహర్ష ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు కూడా శ్రీహర్ష లేఖ రాశారు. కూటమి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఈ సమయంలో, కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా గుండ్రేవుల ప్రాజెక్టు అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రాజెక్టు పూర్తికి వాగ్దానం చేయించాల్సిందిగా ఆయన లేఖలో కోరారు.

## ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ గార్లకు కృతజ్ఞతలు తెలిపిన

**కాణిపాకం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు శ్రీమతి దేవరకొండ భానుమూర్తి శర్మ గారి సతీమణి శ్రీమతి సంధ్యారాణి గారు**



**రాజంపేట అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** నేడు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా రాజంపేట మండలం, ఆకేపాడు గ్రామానికి చెందిన శ్రీ దేవరకొండ భానుమూర్తి శర్మ గారి సతీమణి శ్రీమతి సంధ్యారాణి గారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ఈ సందర్భంగా శ్రీమతి సంధ్యారాణి గారు, భానుమూర్తి శర్మ గార్లు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో దేవస్థానం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని శ్రీమతి సంధ్యారాణి గారు తెలియజేశారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారికి,ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ గారికి,నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మెహన్ రాజు గారికి మరియు కూటమి నాయకులకు శ్రీమతిసంధ్యారాణి,భానుమూర్తి శర్మ గార్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చంద్రబాబు గారు ఎప్పుడు అధికారంలో ఉన్న ఆయన ప్రభుత్వం లిక్కర్ స్కాం అనేది కామన్

. వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి

**రాయచోటి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** 1995–2004 మధ్య చంద్రబాబు గారు సీఎం గా ఉండగా మూడు మద్యం కంపెనీలకి లాభం కలిగేలా వాటికి అధిక ధరలు చెల్లించారని ఆ ప్రభుత్వంలోనే విజిలెన్స్ నివేధిక ఇచ్చింది. సదరు కంపెనీలకి తమిళనాడు కన్నా 50% ఎక్కువ డబ్బులు అవే బ్రాండ్స్ కి ఆంధ్రప్రదేశ్ చెల్లిస్తుందని చెప్పింది. నాడు చంద్రబాబు ప్రభుత్వం సదరు కంపెనీలకి చెల్లించింది ఏటా 200 కొట్లు. దీనికి తోడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా పచ్చ చొక్కాలే బెల్టు షాపులు నడిపేవారు. 2014–2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలోనే చంద్రబాబు తన బినామీలు, సన్నిహితుల మద్యం కంపెనీల ముసుగులో కుంభకోణానికి పాల్పడ్డారని. డిస్టిలరీలు, మద్యం దుకాణాలు, పర్మిట్ రూమ్‌లు, బార్లు, బెల్ట్ దుకాణాలు, ప్రివిలేజ్ ఫీజు మాఫీ.. ఇలా అన్నీ అందులో భాగమేనని. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు స్వయంగా సంతకాలు చేసి మరీ కుంభకోణానికి పాల్పడ్డారని. 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్'(కాగ్) ఆధ్వర్యంలో స్వతంత్రంగా విధులు నిర్వర్తించే ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కూడా దీనిని స్పష్టం చేసింది. 2023లో కేసు నమోదు చేసిన సీఐడీ పూర్తి ఆధారాలతో అవినీతి నిగ్గు తేల్చి చంద్రబాబు మరికొంత మందిపై ఐపీసీ సెక్షన్లు: 166, 167, 409, 120(బి) రెడ్ విత్ 34, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు: 13(1),(డి), రెడ్ విత్ 13(2) కింద సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులోనే చంద్రబాబు బెయిల్ పై ఉన్నారు. ఆయన పాలనలోనే ఎన్నడూ వినిపించని దాదాపు 200 బ్రాండ్లను తెచ్చారు చంద్రబాబు. అందులో కొన్నిటి పేర్లు... ప్రెసిడెంట్ మెడల్, గవర్నర్ రిజర్వ్, పవర్ స్టార్, లెజెండ్, లెఫైర్ నెపోలిన్, ఓక్టోన్ బారెల్ ఏజ్డ్, సెవెన్త్ హెవెన్ బ్లూ, హైవోల్టేజ్, వోల్టేజ్ గోల్డ్, ఎస్ఎన్‌జీ 10000, బ్రిటీష్ అంపైర్ సూపర్ స్ట్రాంగ్ ప్రీమియం బీర్, బ్రిటీష్ ఎంపైర్ అల్ట్రా, రాయల్ ప్యాలస్, న్యూ కింగ్, సైన్ అవుట్, బీరా 91, టీఐ మ్యాన్షన్ హౌస్, టీఐ కొరియర్ నెపోలియన్ లాంటి బ్రాండ్లను రాష్ట్రానికి పరిచయం చేశారు. ఆయన పాలనలోనే 14 డిస్టిలరీలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనికితోడు విచ్చలవిడిగా అనదికార బెల్టు షాపులు పెట్టారు. 2024 నుండి చూస్తే ప్రస్తుత పరిపాలనలో తెలుగుదేశం నేతలు ఎక్కడికక్కడ నకిలీ




మద్యం ఫ్యాక్టరీలు పెట్టి విషపూర్తితమైన మద్యాన్ని తయారు చేస్తూ బెల్టు షాపులకి అందజేస్తునట్టు తేలింది. విశాఖ నుండి చిత్తూరు వరకు నకిలీ మద్యం సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతునట్టు. దీనికి గాను అనేక మందికి ముడుపులు చేతులు మారినట్టు వార్తలు వస్తున్నాయి. దీనిని మరింత లోతుగా విచారణ చేస్తే పెద్ద తలకాయల పేర్లు భయటికి వస్తాయని మజ్జిగ పాల్ రెడ్డి అన్నారు.

# సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి
జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, తదితర శాఖల అధికారులు, వివిధ మండలాల ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు మరియు సంక్షేమ పాఠశాలల పనితీరు మరియు వసతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఏ చిన్న నిర్లక్ష్యం జరిగిన తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల భద్రత అధికారుల బాధ్యత అని సూచించారు. హాస్టళ్లు మరియు పాఠశాలల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో వంటశాలల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. కేవలం ఆర్వో నీటిని మాత్రమే వాడాలని ఆదేశించారు. వంటశాలలలో ఉపయోగించే నీరు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు తాగే నీరు పరిశుభ్రంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కాకూడదని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను వారానికి ఒకసారి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. వంటశాలలు, పిల్లలు తినే ప్రాంతాలను ప్రతిరోజు పరిశుభ్రం చేయడంతో పాటు వారానికి ఒకసారి పూర్తిస్థాయిలో సానిటరీ చేయాలని ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంక్ వంటి వాటి పైప్ లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, డ్యామేజ్ అయితే వెంటనే మార్చాలన్నారు. విద్యార్థినీ విద్యార్థుల మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని గమనిస్తూ ఉండాలని ఎటువంటి చిన్న మార్పులు గమనించిన వెంటనే మెడికల్ చెకప్ చేయించి, అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. హాస్టల్ మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనించి, వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకంలో భోజనం నాణ్యతగా ఉండాలని, ప్రతి రోజు



కనీసం ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు పిల్లలతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. మెను ప్రకారం భోజనం ఉండాలని ఎటువంటి మార్పులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, విద్య శాఖల జిల్లా అధికారులు వివిధ మండలాల ఎంఈఓ లు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పై ఉపాధ్యాయుడు దాడి కేసులో విచారణ చేపట్టిన మదనపల్లె 2వ పట్టణ పోలీసులు .

తల్లిదండ్రుల సమక్షములో విచారణ చేపట్టిన సి. ఐ. రాజారెడ్డి
విద్యార్థి శేషాద్రి రెడ్డి పై దాడి చేసి న సిబ్బంది వెంకటేష్ ను వెంటనే అరెస్ట్ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ .
డిజిపి కీ, హోం సెక్రటరీ కీ, హోం మంత్రి కీ, ఉమెన్ మినిస్ట్రీ సెంట్రల్ కి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు .


**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** తంబళ్లపల్లి నియోజవర్గం బి. కొత్తకోట సమీపంలోని గట్టు గ్రామపంచాయితి గట్ల వద్ద ఏర్పాటైనా రిషి వాటిక గురుకులం పాఠశాలలో ఫీజ్ చెల్లించలేదు అంటూ ఉపాధ్యాయుడి పైశాచికంతో కంటి చూపు కోల్పోయిన లక్కీరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామపంచాయితీ కళాడివాండ్లపల్లి చెందిన కొండా శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి గత మాసం లో కంటి చూపు కోల్పోయిన కేసులో సోమవారం మదనపల్లి 2వ పట్టణ సి. ఐ. రాజారెడ్డి తల్లిదండ్రుల సమక్షంలో విచారణ చేపట్టారు. విచారణ లో భాగంగా విద్యార్థి శేషాద్రి రెడ్డి సి. ఐ. రాజారెడ్డి కి వివరిస్తూ వేద వ్యాస్ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచే రిషి వాటిక గురుకులం లో భోధనేతర సిబ్బంది గా పని చేస్తున్న ఆర్ వెంకటేష్ అనే వ్యక్తి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి తండ్రి అమరనాధ రెడ్డి కీ ఫోన్ ద్వారా ఒక లక్ష ఫీజు చెల్లించలాం టూ ముందుగా తెలియజేసారు. రెండు రోజుల ఆలస్యం అవ్వడంతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై వెంకటేష్ అనే సిబ్బంది తన పైశాచికత్వంను ప్రదర్శిస్తూ రాయితో విద్యార్థి పై బలంగా కొట్టడంతో ఒక్క సారిగా కన్ను పై పడి కన్ను నుండి రక్త శ్రావం అయ్యినట్లు తెలిపారు. ఉన్నట్టుండి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి స్పృహ తప్పి పడిపోవడంతో పాఠశాల సిబ్బంది గుట్టు చప్పుడు కాకుండా సొంత వైద్యం చేయడంతో కుడి కన్ను లోని రేటినా పూర్తిగా జారిపోయి దెబ్బ తిన్నట్లు గమనించి,తండ్రి అమరనాధ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించ్చారన్నారు. హుటా హుటిన తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తరలించిన శేషాద్రి రెడ్డి కీ అక్కడ వైద్యులు పరీక్షల అనంతరం కంటికి ఆపరేషన్ చేయించ్చారన్నారు. అక్కడి నుండి విద్యార్థి శేషాద్రి రెడ్డి ని స్వగ్రామం అయిన లక్కీరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామం కాలాడివాళ్ళ పల్లెకు తీసుకొచ్చామన్నారు. పదో తరగతి వరకు సెప్టెంబర్ 7న విద్యార్థి పై దాడి చేయగా అదే నెల 14వ తేదీన విద్యార్థి శేష శ్రీ సభ్యులువిద్యార్థి శేషద్రి రెడ్డి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బి కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్కడి పోలీసులు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును




స్వీకరించకుండా ఆ పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కయి అక్కడ పనిచేసే భోధనేతర సిబ్బంది వెంకటేష్ పై మాత్రమే కేసు నమోదు చేసి చేతులు దులుపుకొని ఇప్పటి వరకు ఆ పాఠశాలపై గాని, వెంకటేష్ ను గాని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకుండా ఎటువంటి చర్యలు తీసుకోలేదాన్నారు. ఈ తంతు ఇలా కొనసాగుతున్న నేపథ్యంలోనే పాఠశాల యాజమాన్యంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పాటు , డిజిపి కీ, హోం సెక్రటరీ కీ, హోం మంత్రి కీ, ఉమెన్ మినిస్ట్రీ సెంట్రల్ తో ఫోన్ ద్వారా తెలపడం తో పాటు వాట్సప్ ద్వారా రిటర్న్ కంప్లైంట్ ఇవ్వడం, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్( ఎన్ సి పి సి ఆర్ ) కీ పిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు శేషాద్రి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోకుండా నిందితుడు వెంకటేష్, పాఠశాల యాజమాన్యం ను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం స్టేట్, సెంట్రల్ సెంట్రల్ వారికి తప్పుడు సమాచారం అందిస్తూ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఇంతటితో ఈ కేసు వదిలేయకపోతే విద్యార్థి శేషాద్రి రెడ్డి ని, తండ్రి అమర్నాథరెడ్డిని ఇద్దరిని లేకుండా చేస్తామంటూ అదే పాఠశాల లో చదువుకునే మరొక విద్యార్థి తండ్రి పాఠశాల తరపున వంత పాడుతూ కాలాడి వాండ్ల పల్లెకు వచ్చి బాధితుడు శేషాద్రి రెడ్డి చెవిన వేసినట్లు తెలిపారు. దీంతో శేషాద్రి రెడ్డి తన తండ్రికి జరిగిన విషయం తెలియజేయడంతో తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రంలో ఏ బిడ్డకు జరగకూడదు అనే నినాదంతో కేసును పై వారికి ఇవ్వడం జరిగిందాన్నారు. అనంతరం విచారణ పేరుతో మదనపల్లె నుండి వచ్చిన సిఐ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి కాలాడివాండ్లపల్లెకు వచ్చి బాధితుడు విద్యార్థి శేషాద్రి రెడ్డిని ఇంట్లో నుండి బయటికి బలవంతంగా లాక్కెళ్ళే ప్రయత్నం చేయగా విద్యార్థి శేషాద్రి రెడ్డి భయభ్రాంతులకు గురై కుప్పకూలిపోయినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరుతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై బలవంతం చేస్తున్న సిఐ గోపాల్ రెడ్డి వీడియోలను స్థానికులు తీయడంతో చాటు మాటుగా డ్రెస్సు మార్చుకునే ప్రయత్నం చేసి అక్కడనుండి జారుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైన ఎటువంటి అనుమతులు లేని ఆ పాఠశాల ను మూసివేసి, పాఠశాల యాజమాన్యంను అదుపులోకి తీసుకోని, నిందుతుడు వెంకటేష్ ను జైలుకు పంపాలని వారు కోరారు. తన బిడ్డకు జరిగిన అన్యాయం పై న్యాయపోరాటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని విద్యార్థి శేషాద్రి తండ్రి అమర్నాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు జిల్లా ఎస్పీ నిందితులను అదుపులోకి తీసుకునేలా చొరవ చూపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా వాల్మీకి బహుమతులు ప్రదానం

15వ బూత్ ఇంచార్జ్ ముక్తార్ మహమ్మద్




**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** లక్కిరెడ్డిపల్లి మండలంలో కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా వాల్మీకి బహుమతులు ప్రధానం వాల్మీకి జయంతి సందర్బంగా లక్కిరెడ్డిపల్లి జిల్లాపరిషత్ హై స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న,మండల బి సి నాయకులు విజయభాస్కర్, స్కూల్ కమిటీ చైర్మెన్ విజయమోహన్, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఈకార్యక్రమంలో మూగి వెంకటరమణ, మైనార్టీ నాయకులు సాదుల్ల, మహమ్మద్ రఫిక్, రవీఆచారి,ముక్తియార్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ గుర్రంకొండలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రేషన్ షాప్ / చౌకధర దుకాణం నం. 03ను పరిశీలించి, దుకాణానికి వచ్చే ప్రజల సంఖ్య, సరుకుల సరఫరా, సిబ్బంది వ్యవహారం వంటి అంశాలను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు.తనిఖీ అనంతరం సంయుక్త కలెక్టర్ గుర్రంకొండ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులతో పిజిఆర్ఎస్, రీసర్వే, పౌరసరఫరాల పరిస్థితులుపై సమీక్ష నిర్వహించి, పర్యవేక్షణలో మరింత పారదర్శకత కోసం మార్గదర్శక సూచనలు అందించారు.

## వాల్మీకి జయంతిని నిర్వహించకుండా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలను బేక్తర్ చేసిన తుగ్గలి ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి.

బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి



**ప్రజా జ్యోతి తుగ్గలి** బోయ వాల్మీకి సమితి బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్ని జిల్లాల్లో కలెక్టర్ గారి తో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం అన్ని ప్రభుత్వ ఆఫీసులో నా అధికారులు చేపడుతుంటే కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో ఎండిఓ ఆఫీస్ లో ఎండిఓ గారు బిజీగా ఉన్నాను నేను వాల్మీకి జయంతి చేయలేను కలెక్టర్ గారి ఆదేశాల్ని నాకు అవసరం లేదని చెప్పేసి బేక్తార్ చేస్తున్న ఎండిఓ గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని బివిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది తుగ్గలి ఎండిఓ గారిని సస్పెండ్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారన్నారు ఈ సమావేశంలో బివిఎస్ కర్నూలు జిల్లా కన్వీనర్ రాముడు పత్తికొండ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ నాయుడు చెన్నకేశవ నాయుడు తుగ్గలి మండల అధ్యక్షుడు వివి నాయుడు, పత్తికొండ మండల అధ్యక్షుడు వీరన్న, మద్దికేర మండల అధ్యక్షుడు మురళి, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఎం ఎస్ నాయుడు, బి వి ఎస్ నాయకులు చక్రాల శీను డివి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## గాలివీటి విజయభాస్కర్ రెడ్డికి ఘనంగా సన్మానం కార్యక్రమం



**వీరబల్లి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన గాలివీటి విజయభాస్కర్ రెడ్డి గారిని, రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షుడు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కావిలిగడ్డకు చెందిన రవి కుమార్ రెడ్డి, రెడ్డయ్య వీరబల్లె మండల కేంద్రంలోని గాలివీటి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు మల్లు వీరనాగి రెడ్డి, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల సీఎం సహాయనిది చెక్కు అందించిన చమర్తి.



**రాజంపేట అక్టోబర్ 08 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** నేడు మంగళవారం రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాధిత కుటుంబం రాజంపేటకు చెందిన బోనగిరి చెంగల్ రాయుడుకు ఐదు లక్షల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కును అందించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

# ట్రంప్ టారిఫ్ టెర్రరిజం పై మోడీ మౌనం వీడాలి.

సిజేఐ పై దాడి రాజ్యాంగంపై దాడిగా పరిగణించి దోషులను కఠినంగా శిక్షించాలి.
దేశంలో ఆర్థిక దోపిడి కుల వ్యవస్థ రూపంలోనూ ఉంది.
వైసిపి ఏ.పీ.లో కుస్తీ, ఢిల్లీలో ఎన్.డి.ఎ.తో దోస్తీ.
జిల్లా రాజకీయాల్లో టిడిపి, వైసిపిలో లోలోన అంతర్గత కారుమబ్బులు–
సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** 2025 అక్టోబర్ 8వ తేదీ బుధవారం, పొద్దుటూరు స్థానిక మున్సిపల్ హై స్కూల్ ఆవరణంలోని శ్రీ శక్తి భవన్ నందు, సిపిఎం పొద్దుటూరు పట్టణ కార్యదర్శి కే.సత్యనారాయణ అధ్యక్షతన ప్రాంతీయ రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ... ట్రంప్ టారిఫ్ టెర్రరిజం, హెచ్-వన్ వీసా వేధింపులు, యూనివర్సిటీ యువతపై, మధ్య తరగతి విద్యావంతులపై, ఐటీ కుటుంబాలపై, టెక్స్ టైల్ గార్మెంట్స్ పై, పత్తి రైతులపై 50% శాతం అదనపు సుంకాలను విస్తృతంగా వేసినా, సామ్రాజ్యవాద వాణిజ్య వ్యతిరేక పోరాటం చేయాల్సిన కేంద్రంలోని అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గారి క్యాబినెట్ మంత్రివర్గం మౌనం దేశానికి ప్రమాదకరమన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై మతోన్మాదుల దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక దోపిడి కుల వ్యవస్థ రూపంలోనూ ఉందని, దీనికి వ్యతిరేకంగా కుల వివక్షత వ్యతిరేక పోరాటం జరగాలన్నారు. బహిరంగంగా సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం, రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానకరమన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు దీనిని వ్యతిరేకించాలన్నారు. వైసిపి ఆంధ్రప్రదేశ్లో కుస్తీ పడుతుందని, ఢిల్లీలో ఎన్డీఏ పక్షాలైన బిజెపి, టిడిపి, జనసేనలతో దోస్తీ చేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ ప్రతి బిల్లులకు మద్దతిస్తుందని గుర్తు చేశారు. కడప జిల్లా రాజకీయాలలో టిడిపి, వైసిపిలలో లోలోన అంతర్గత కారుమబ్బులు అలుముక్కొని ఉన్నాయని. ఈ వైరుధ్యాలు ఇరుపక్షాలు ఎవరికి వారు అనుకూలంగా మలుచుకోవటానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇరుపక్షాలు అధికార దాహంతో జిల్లా సమగ్ర అభివృద్ధి పూర్తిగా విస్మరించారన్నారు. కడప జిల్లాలో కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, పులివెందుల మెడికల్ కళాశాల ప్రారంభం, మేజర్, మైనర్, స్మాల్, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పెండింగ్, కడప-బెంగళూర్ రైల్వే లైన్ అసంపూర్తి, కప్పర్తి పారిశ్రామిక వాడలలో ఉపాధి అవకాశాలు పెంపు, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై అదనపు భారారు, రైతులకు యూరియా కొరత, బలహీనులపై బలవంతుల దౌర్జన్యాలు, వలసలు నివారణ, బలవంతపు భూసేకరణ లాంటి ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజాస్వామ్య ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల ప్రాంతాల సిపిఎం సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, ప్రొద్దుటూరు సిపిఎం శాఖ కార్యదర్శి సర్వేశ్వరి, ముంతాజ్ బేగం, సాల్మన్, విజయ్ కుమార్, మహబూబ్ బాషా, రమేష్, విశ్వనాథ్, రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బమ్మ, చంటి, జమ్మలమడుగు సిపిఎం నాయకులు దాసు, సిపిఎం సభ్యులు హాజరైనారు.

# డ్రైవర్ పై దాడిపట్ల నిరసనగా.. విధుల బహిష్కరణ

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** కడప జిల్లా దువ్వూరు వద్ద నిన్న ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్ పై జరిగిన దాడికి నిరసనగా ఆర్టీసీ డిపోలో బుధవారం హైర్ బస్సు డ్రైవర్లు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సిఐటియు కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులను నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మైదుకూరు డిపో మేనేజర్ ని వివరణ కోరగా... మైదుకూరు లో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు..ఆర్టీసీ బస్సులు ఎందుకు తిరగడం లేదని ప్రశ్నించిన విలేకరి. బాధ్యతగా సమాధానం చెప్పాల్సిన అధికారి మీకు తెలియదా అంటూ సమాధానం. ఇక్కడే కాదు జమ్మలమడుగు ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలో కూడా బస్సులు తిరగడం లేదంటూ సమాధానం. జమ్మలమడుగు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నా ఎదురుగానే వెళుతుందంటూ తెలిపిన విలేఖరి. అయితే మాకు తెలియదంటూ ఫోన్ పెట్టేసిన డిపో మేనేజర్. బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన మైదుకూరు డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్.




# వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో కొత్త రైతు బజార్ ప్రారంభం

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రైతుల పక్షపాతి అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బజార్ సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ రైతు బజార్లో 54 స్టాల్స్, నాలుగు రూములతో రైతుల కోసం ఆర్.ఓ వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ,"కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు మెరుగైన సౌకర్యాలు మెరు కల్పించడంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రైతు బజార్ ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగిందని అన్నారు. సరసమైన ధరలకు నాణ్యమైన కూరగాయలు ఈ రైతు బజార్లో లభిస్తాయి తెలిపారు .. రైతులకు వినియోగదారులకు మేలు చేసే విధంగా ఈ బజార్ను తీర్చిదిద్దామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మౌనిక మునిశేఖర్ మాట్లాడుతూ,రైతులకు ఉపయోగపడే ఈ బజార్ ఏర్పాటులో సహకరించినందుకు ఎమ్మెల్యే నాని కి కృతజ్ఞతలు. రైతులు, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి," అన్నారు.రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్ మాట్లాడుతూ రైతు బజార్లు సామాన్యులకు అలాగే రైతులకు ఎంతగానో మేలు చేకూరుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా మరిన్ని పథకాలు రానున్న కాలంలో తీసుకొని వస్తారని అన్నారూ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఏ.డి. మార్కెటింగ్ సురేంద్ర బాబు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి జానకి రామ్, పర్యవేక్షకులు హరి కిషోర్, అబ్దుల్లా టిడిపి తిరుపతి రూరల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకులు మధు, డా. బడి సుధా యాదవ్, ఉపాధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి, సభ్యులు పుష్ప, బేబీ సరోజ, లలితమ్మ, సిద్దారెడ్డి, శ్రీహరి, జమున, ఆశ, ముంతాజ్ బేగం, విజయ్ కుమార్, రాదేష్ విజయ్ కుమార్ నాయక్, ప్రసన్న, సాంబశివయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# బాపట్ల నియోజకవర్గానికి 14.45 కోట్ల రూపాయల రోడ్ల అభివృద్ధి నిధులు మంజూరు

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృషికి ఫలితం కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు
కర్లపాలెం పెదపులుగు వారి పాలెం రోడ్డు నిర్మాణానికి 4.75 కోట్లు,
మాచవరం అల్లూరు రహదారికి 6 కోట్లు,
చందోలు బ్రిడ్జ్ అల్లూరు బ్రిడ్జ్ మార్గానికి 3 కోట్లు,
చందోలు ఇంటూరు రోడ్డుకి 1 కోటి రూపాయలు మంజూరయ్యాయి.

**బాపట్ల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నూతన ఊపిరి అందించుతూ కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. మొత్తం .14 కోట్లు 45 లక్షల వ్యయంతో నాలుగు ప్రధాన రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలుగా దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు . మన కూటమి ప్రభుత్వ పెద్దలు ప్రజల అవసరాన్ని గుర్తించి వెంటనే స్పందించారు. ఈ నిధుల మంజూరు బాపట్ల ప్రజల దీర్ఘకాలిక డిమాండ్కి సమాధానం అని పేర్కొన్నారు,కర్లపాలెం పెదపులుగు వారి పాలెం రోడ్డు నిర్మాణానికి 4.75 కోట్లు,మాచవరం అల్లూరు రహదారికి 6 కోట్లు,చందోలు బ్రిడ్జ్ అల్లూరు బ్రిడ్జ్ మార్గానికి 3 కోట్లు,చందోలు ఇంటూరు రోడ్డుకి 1 కోటి రూపాయలు మంజూరయ్యాయి అని.ఎమ్మెల్యే చెప్పారు, అతి త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తయ్యాక పనులు ప్రారంభిస్తామన్నారు. రోడ్ల మౌలిక వసతులు మెరుగుపడితే గ్రామీణ ప్రజలకు రాకపోకలు సులభం అవటమే కాకుండా , అభివృద్ధికి నాంది పలుకుతుంది అని తెలిపారు.అంతేకాక, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవేసే దిశగా కృషి కొనసాగిస్తానని, బాపట్ల నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి తన ప్రాధాన్య లక్ష్యమని నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు.



## ఉమ్రా యాత్రకు బయలుదేరిన 40 మంది ముస్లిం భక్తులు




**శిరివెళ్ల అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** సాగనంపిన బి. సి ఫిదా హుస్సేన్ దువా చదివించి ఆశీర్వదించిన హజరత్ లు శిరివెళ్ళ మండల కేంద్రంలోని చౌక్ మస్జీద్ నుండి 40 మంది ముస్లిం భక్తులు బుధవారం నాడు పవిత్ర ఉమ్రా యాత్రకు ఘనంగా బయలుదేరారు. యాత్రికులను శిరివెళ్ళ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , ముస్లిం మైనారిటీ లీడర్ బి.సి. ఫిదా హుస్సేన్ స్వయంగా సాగనంపారు.ఈ సందర్భంగా ఫిదా హుస్సేన్ మాట్లాడుతూ... శిరివెళ్ళ పట్టణ ప్రజలు బాగుండేలా , శాంతి , అభివృద్ధి మరియు సౌభ్రాతృభావం నెలకొనేలా పవిత్ర మక్కా , మదీనా నగరాల్లో ప్రార్థనలు చేయాలి అని యాత్రికులను కోరారు. యాత్ర ప్రారంభానికి ముందు చౌక్ మస్జీద్ ప్రాంగణంలో హాజరత్ ఉమ్మర్ ఫరూక్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దువా చదివారు.అనంతరం యాత్రికులు కుటుంబ సభ్యుల ఆశీస్సులతో ఉత్సాహంగా ఉమ్రా యాత్రకు బయలుదేరారు.సుమారు 15 రోజులపాటు ఈ పవిత్ర యాత్ర కొనసాగనుందని , యాత్ర ముగించుకొని యాత్రికులు తిరిగి శిరివెళ్ళకు చేరుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత పెద్దలు , కుటుంబ సభ్యులు , ముస్లిం మైనారిటీ నాయకులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** ప్రొద్దుటూరు డీఎస్పీ శ్రీమతి భావన ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.నాగభూషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడులలో భాగంగా రాజుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్రపాడు గ్రామం సమీపంలోని పేకాట స్థావరాలపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ?18,100/- నగదు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎకో పార్క్ వెనుకభాగంలో నిర్వహించిన దాడిలో ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ?80,000/- నగదు,పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ప్రొద్దుటూరు రూరల్ ఎస్సైలు బి. అరుణ్ రెడ్డి, కె. పి. రాజు, అలాగే రాజుపాలెం ఎస్సై కె. వెంకటరమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హైర్ బస్ డ్రైవర్ పై దాడికి నిరసనగా బస్సులు ఆపి ఆందోళన ఆర్టీసీ డిపో వద్ద ధర్న



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మైదుకూరు మధ్య తిరుగుచున్న హైర్ బస్ డ్రైవర్ పై ఒక ప్యాసింజర్ దాడి చేయడం దుర్మార్గమైన ఆలోచనని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్కు పంపాలనిఅన్నారు. నిన్న దాడి జరిగితే ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని దాని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా హైర్ బస్ డ్రైవర్లు అందరూ బస్సులు ఆపి ఈరోజు ఆందోళన చేయడం జరుగుతుంది. హైర్ బస్ డ్రైవర్లకు ప్రభుత్వ ఆర్టీసీ డ్రైవర్లతోపాటు వేతనాలు ఇవ్వాలి, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే దానికి డ్రైవరు కు ఐడెంటి కార్డు ఇవ్వాలి. తదితర డిమాండ్లపై ఆర్టీసీ బస్సునురోడ్డుపై ఆపి అనంతరం డిపో వద్ద ధర్నా చేయడం జరిగింది వెంటనే అతని అరెస్టు చేయాలని అంతవరకు ఆందోళన కొనసాగిస్తామని డ్రైవర్ల అందరూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దానియేలు శివ శీను నరేష్ సాల్మను రాయుడు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం






**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ తాల్లూరి ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు, కడప అన్నమయ్య జిల్లాల ఉమ్మడి చైర్మన్ డేవిడ్ కళ్యాణ్ రాజ్ అలాగే రాయలసీమ వర్కింగ్ కమిటీ చైర్మన్ నేసే జాన్ పాల్ ల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పౌరసరఫరాల సంబంధిత శాఖలో జరుగుచున్న అవకతవకలు గురించి మరియు ప్రజా సమస్యల గురించి జమ్మలమడుగు ఆర్డిఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి అలాగే ప్రొద్దుటూరు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎడ్యుకేషనల్ సెల్ చైర్మన్ డాక్టర్ ఆరికొండ ప్రతాప్ కుమార్ అలాగే మండల ఎస్సీ సెల్ చైర్మన్ చెవుల భాస్కర్ లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా హరీశ్ కుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు జరుపుకున్న కుడేరు మండలం వైసీపీ నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాణ్యం పల్లి హరీష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం బుధవారం బుధవారం మధ్యాహ్నం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి హరీష్ కుమార్ యాదవ్ కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొరకోడు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ముద్దలపురం సర్పంచ్ ధనుంజయ,వాలంటర్ విభాగం జిల్లా అధ్యక్షులు ధనుంజయ(రవి), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,జయపురం సంజీవ రాయుడు పాల్గొన్నారు.

# జిఎస్టి 2.0 అవగాహన ర్యాలీ






**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 ద్వారా సామాన్య ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో జిఎస్టి 2.0 అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా పంచాయతీ కార్యాలయం వద్ద చేరుకున్న పులివర్తి నానికి ఘన స్వాగతం లభించింది టిడిపి శ్రేణులు మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి పుష్పగుచ్చాలు అందజేశారు. జిఎస్టి 2.0 అవగాహన కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని భారీ ర్యాలీని చేపట్టారు. తిరుచానూరు పంచాయతీ కార్యాలయం నుండి కోనేరు వద్ద గల సూర్యనారాయణ స్వామి ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ డబుల్ ఇంజన్ సర్కార్ సంస్కరణలు వేగంగా అమలుపరుస్తోందని అని చెప్పటానికి జీఎస్టీ 2.0 ముఖ్య ఉదాహరణ అని అన్నారు. జిఎస్టి 2.0 అమలు ద్వారా సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులతో పాటుగా అన్ని రంగాలలోనూ మేలు జరుగుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలోనూ జిఎస్టి 2.0 అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ చైర్మన్, చిత్తూరు టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ మాట్లాడుతూ జిఎస్టి 2.0 సంస్కరణ ద్వారా ముఖ్యంగా మహిళలకు ఎంతగానో మేలు జరుగుతుందని అన్నారు. సామాన్య ప్రజలు తమ కలలను సాకారం చేసుకోవడానికి జీఎస్టీ 2.0 ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. 99 రకాల వస్తువులపై కేంద్ర ప్రభుత్వం రేట్లు తగ్గించడం జరిగింది అని అన్నారు.జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ కరీం భాషా మాట్లాడుతూ జిఎస్టి 2.0 అమలు ద్వారా ఐదు రకాలుగా ఉన్న స్లాబులను కేంద్ర ప్రభుత్వం రెండు రకాల స్లాబ్ కు కుదించిందని అన్నారు. ఇలా చేయడం ద్వారా సామాన్య ప్రజలతో పాటు రైతులు, చిన్న తరహా పరిశ్రమలు నడిపే వారికి ఎంతగానో మేలు చేకూరుతుందని అన్నారు. అంతకుముందు తిరుచానూరు గ్రామపంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు జేసిన 30 తడి చెత్త.....పొడి చెత్త తోపుడు బండ్లను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తిరుచానూరు పంచాయతీ సెక్రటరీ మణి కి అందజేశారు. ఈ అవగాహన కార్యక్రమ ర్యాలీలో కూటమి ప్రభుత్వ నాయకులు, మహిళలు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి...



**ఆళ్లగడ్డ అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** బాచేపల్లి గ్రామంలో రైతు సదస్సు.. ఆళ్లగడ్డ మండలం లోని బాచేపల్లి గ్రామంలో మంగళవారం భూసార పరిరక్షణపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న ఆగ్రోటెక్ డీజీఎం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంట కాకుండా మార్చి, మార్చి పంటలు వేయడం ద్వారా భూసార సంరక్షణ, అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎండి ఈ ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# తిమ్మనచర్ల రైల్వే స్టేషన్ నందు 5 ఫిట్ లైన్ లుఏర్పాటు చెయ్యాలని రైల్వే డిఆర్ఎం కి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

జగదీష్ వినతి



**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వే డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు డి. జగదీష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్,సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య బుధవారం గుంతకల్లు రైల్వే డిఆర్ఎం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే జంక్షన్ చాలా పురాతనమైనది. చాలా పెద్దది. కానీ ఇక్కడ ఒకే ఒక ఫిట్ లైన్ ఉన్నది. అది కూడా 10 కోచ్ లు మాత్రమే పెట్టడానికి ఉపయోగ పడుతుంది. 20 బోగీలు పెట్టి శుభ్రం చేసే ఫిట్ లైన్ లు లేవు..అందువల్ల రాత్రి పూట రైలు నిలబెట్టుకోవడాని కి ఫిట్ లైన్లు,ఉంటే ఉదయమే ఇతర ప్రాంతాలకు పోయి, మరలా తిరిగి రాత్రి గుంతకల్లు స్టేషన్ కి ట్రైన్లు చేరే సదుపా యం కలుగజేయాలి. కావున ప్రస్తుత రైల్వే రైల్వే స్టేషన్లో స్థలం లేదు.అందువల్ల గూడ్స్ రైలును ఆపడానికి వెస్ట్ గుంతకల్లు స్టేషన్లో పెట్టి క్లీనింగ్ చేయిస్తున్నారు.అదే పద్ధతిలో ప్యాసింజరు మరియు ఎక్స్ప్రెస్ రైలును రాత్రి సమయంలో నిలపడానికి తిమ్మన చేర్ల స్టేషన్ లో కావాల్సినంత రైల్వే స్థలం ఉన్నది. అక్కడ ఐదు ఫిట్ లైన్లను ఏర్పాటు చే సి,బోగీలు శుభ్రం చేసేందుకు కొంతమం దికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. .పైగా తిమ్మ న చేర్ల ప్రాంతం అభివృద్ధి కూడా చెందుతుంది. గుంతకల్లు నుండి బయలుదేరి, మరల రాత్రికి గుంతకల్ స్టేషన్ చేరుకొ నీ, ఉదయమే ఇతర ప్రాంతాలకు పోయే రైలు సదుపాయం ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుంది. హనుమాన్ సర్కిల్ లో ఉండే రైల్వే గేట్ దగ్గర రోడ్డు చాలా దెబ్బతినింది.అందువల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున రైల్వే గేటు రైల్వే స్థలంలో రోడ్డు మరమ్మతులు చేయుటకు తగిన ఆదేశాలు ఇవ్వాలని. కసాపురం రైల్వే వంతెన కింద కూడా రోడ్డు మరమ్మత్తులు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని. ధర్మవరం గేటు దగ్గర అండర్ పాస్ బ్రిడ్జిని వెంటనే పనులు ప్రారంభించా లని డి ఆర్ ఎం ని కోరడం జరిగింది.

# వైసిపి నాయకులు ఇకనైనా గురిగింజ మాటలు మానుకోవాలి

\- ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తన పాలనలో నాసిరకం మద్యం లేదని, ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా చేశానని తెలుపుతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో డిస్టిలర్రీలోనే కల్తీ మద్యం తయారీ జరిగి షాపులకు కాకుండా ఏకంగా నేతలకు సరఫరా జరిగి భారీగా ధనార్జన చేశారని విమర్శించారు. జగన్ జే బ్రాండ్ కల్తీ మద్యానికి ఎందరో అనారోగ్య పాలవడం, చాలా మంది మరణించారని గుర్తు చేశారు. అదే విధంగా మెడికల్ కాలేజ్ ల విషయంలో సంతకాల సేకరణ చేసిన, మంజూరైన 17 మెడికల్ కాలేజ్ లలో కనీసం ఒక్కటైనా పూర్తి చేశారా? అని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రవేట్ వ్యక్తులతో కళాశాల నిర్మాణం, అభివృద్ధి చేయించి కొన్ని సంవత్సరాల తర్వాత తిరిగి ప్రభుత్వ పరం చేయించు కుంటుందని వివరించారు. మొలకల చెరువులో నకిలీ మద్యం తయారీ కేసులో నిందితులు గతంలో వైసీపీలో వుండి టిడిపి లోకి వచ్చిన వారేనని, వారి పాత్ర వుందని తెలియగానే తాము పార్టీ నుండి సస్పెండ్ చేసి విచారణ కు ఆదేశించడంతో పాటు సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, నాయకులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి.



**రుద్రవరం అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రం రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, వంటలు అన్నం, సాంబారు, ఉడికేసిన కోడిగుడ్లు, చిక్కీలు రుచి చూసి, విద్యార్థులు సుమారు 320 మంది భోజనం చేస్తుండగా సంతోషం వ్యక్తం చేశారు. వంటలు శుభ్రంగా, శుచిగా ఉన్నాయని తాసిల్దార్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట వీఆర్వో సంజీవరెడ్డి, హెడ్మాస్టర్ వెంకటరమణ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి..



**రుద్రవరం అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** సహకార సంఘం అధ్యక్షుడు ఎర్రం ప్రతాపరెడ్డి ప్రభుత్వము అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని చేసుకోవాలని టిడిపి నాయకులు పెద్దకంబలూరు సహకార సంఘం అధ్యక్షులు ఎర్రం ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చినహామీలను నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాసులు, వెంకట రామయ్య పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...

**బుక్కే విజయ్ కుమార్ నాయక్ కు శుభాకాంక్షలు టీడీపీ తెలిపిన నాయకులు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే. విజయ్ కుమార్ నాయక్, నియమితులైనందు సందర్భంగా విశాఖపట్నంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం నాయకులు శాలవా కప్పి శుభాకాంక్షలు తెలిపి వ్యాపార రంగంలో మరిన్ని పదవులు చేపట్టి మరిన్ని వ్యాపారాలు చేసి అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు మరియు మాజీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ యం.ధారు నాయక్ , ఆర్టీసీ విజయ నగరం రీజినల్ చైర్మన్ మరియు టిడిపి నియోజవర్గం అరకు ఇంచార్జ్ సీవేరి దొన్ను. దొర, జి. సి. సి. కార్పొరేషన్ చైర్మన్ విశాఖపట్నం సౌత్ టిడిపి పార్టీ పరిశీలకులు ఎంవీవీ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఏ. వి. ఎస్. ఏ. పి. ఎస్. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కే. మనోహర్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 8** పోలవరం మండలం గోదావరి వృదాధ్రమంలో చిత్రపరిశ్రమంలో కో డైరెక్టర్ గా పనిచేస్తున్న ఎం. ప్రసాద్, (సినీ డైరెక్టర్ సుకుమార్ రైట్ హ్యాండ్)కు 44వ పుట్టినరోజు వేడుకలను గోదావరి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య సీరియల్ మరియు మూవీ నటుడు డా. తోలేటి రఘు బాబు ఆధ్వర్యంలో ఈ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య తన పుట్టినరోజు జరపడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వృద్ధులు కోరారు.

## అహోబిలంలో నూతన కేశఖండనశాల ప్రారంభం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో నూతన కేశఖండనశాలను అహోబిలం మఠం 46 వ పీఠాధిపతి బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేసారి వందమంది భక్తులు కేశఖండన చేయించుకునే విధంగా సదుపాయం కల్పించామని తెలిపారు. స్త్రీలు మరియు పురుషుల కోసం వేరు వేరు స్నాన గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అహోబిలం లో మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వక్ఫ్ ఆస్తులను కాపాడటం ఎంత ధర్మమో వాటి ద్వారా ఆదాయాన్ని పెంచడం కూడా అంతే ధర్మం.

**అక్టోబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** - 13 ఎకరాల భూమిలో కేవలం జంగిల్ క్లియర్ చేసి ప్రహరీ గోడ నిర్మించబోతున్నాం. - దీనిపై ఎటువంటి ప్రణాళిక రచించలేదు. - స్థానిక కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలతో చర్చించి ప్రణాళిక రచిస్తాం. - నేను చైర్మన్ అయ్యాక వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని రెండింతలు పెంచాను. - ఆదాయాన్ని పెంచకపోతే సంపద సృష్టించకపోతే ముస్లిం సమాజం ఎలా బాగుపడుతుంది.?- రాష్ట్రవ్యాప్తంగా 28 ప్రదేశాల్లో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ప్రారంభిస్తున్నాం. - నవంబర్ 11 న చంద్రబాబు చేత వర్చువల్ గా ప్రారంభిస్తాం. - 15 కోట్ల రూపాయలతో వచ్చే ఏడాది నుంచి 500 మంది ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తాం. - భవిష్యత్తులో ముస్లిం విద్యార్థులకు ఉచితంగా ఐఏఎస్ శిక్షణ అందిస్తాం. - పలు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం సీనియర్ న్యాయవాదులను నియమించాం.- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు. నెల్లూరు నగరంలోని పరమేశ్వరి నగర్ లో గల జామియా మసీదుకు చెందిన 13.30 ఎకరాల వక్ఫ్ భూమిని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ ముస్లిం నాయకులు, మతపెద్దల తో కలిసి పరిశీలించారు. పరిశీలించిన అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూ, గతంలో పూర్వీకులు రాష్ట్ర వ్యాప్తంగా 67 వేల ఎకరాల భూమిని వక్ఫ్ చేశారని, వక్ఫు చేయడం అంటే దేవుడికి ఇవ్వటం అని తెలిపారు. వక్ఫ్ సంస్థలు వాటి యొక్క భూములతో ఆదాయాన్ని పెంచుకొని సంస్థలు నడుపు కోవటానికి పూర్వీకులు వనరులను ఇచ్చారని తెలిపారు. కాలక్రమమైన పలువకు భూముల ఆక్రమణకు గురయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పరిరక్షణ చేపడుతున్నామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి వాటి ద్వారా ఆదాయాన్ని పెంచి పేద ముస్లింల అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు. వనరులను ఉపయోగించి ఆదాయాన్ని పెంచి పేద ముస్లింల అభ్యున్నతికి కృషి చేయాలని ముస్లిం సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని అన్నారు. వక్ఫ్ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని తెలిపారు. నెల్లూరులోని 13.30 ఎకరాల వక్ఫ్ భూమిని ప్రభుత్వ సహకారంతో సర్వే చేయించామని, దాదాపు 13



ఎకరాల భూమి అలానే ఉందని అక్కడక్కడ కొద్దిగా ఆక్రమణకు గురైందని దానిని ఏం చేయాలో ఆలోచిస్తామని తెలిపారు. ప్రస్తుతం 13 ఎకరాలను కేవలం జంగిల్ క్లియర్ చేసి ప్రహరీ గోడ నిర్మిస్తున్నామని, ఈ స్థలంలో ఎలా అభివృద్ధి చేయాలో స్థానిక కలెక్టర్ ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దేవుడి ఆస్తులను అందరూ చౌకగా కోరుకుంటారని దేవుడి ఆస్తులను ప్రీమియంగా తీసుకోవాలని అప్పుడే దేవుడి అనుగ్రహం కూడా ఉంటుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమర్షియల్ ప్రాపర్టీస్ ని చౌకగా ఇవ్వకూడదని ఆదాయాన్ని పెంచి ముస్లిం సమాజానికి ఉపయోగపడాలని ముతవల్లీలకు సూచించారు. ఆదాయం పెంచకపోతే సంపద సృష్టించకపోతే సమాజం ఎలా బాగుపడుతుందని ఉన్న ఆస్తులను ఇలా వైరాగ్యంగా వదిలేస్తే సమాజం ఎలా బాగుపడుతుందని అన్నారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటం ఎంత ధర్మమో, వాటి ద్వారా ఆదాయాన్ని పెంచడం కూడా అంతే ధర్మమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 ప్రదేశాల్లో తాలిం ఏ హునర్ పేరుతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ప్రారంభించబోతున్నామని, నవంబర్ 11న చంద్రబాబు చేత వాటిని వర్చువల్ గా ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో లేని విధంగా వక్ఫ్ బోర్డు భూములకు ఆన్లైన్ ఆక్షన్ వేసామని అన్నారు. తాను ఒక బోర్డ్ చైర్మన్ అయ్యాక ఆదాయాన్ని రెండింతలు పెంచానని తెలిపారు. 13 ఎకరాల్లో పని ప్రారంభించేటప్పుడే అధికారులు ప్రణాళికను తెలిపారని అన్నారు. 13 ఎకరాల భూమి గుంటలు గుంటలుగా ఉందని గుంతలను పూడుస్తామని, తెలిపారు. రాబోవు మార్చి నుంచి వక్ఫ్ బోర్డు తరుపున 15 కోట్ల రూపాయల ఖర్చుతో 500 మందికి ఉచిత ఇంటర్మీడియట్ విద్య అందించబోతున్నామని తెలిపారు. ఢిల్లీలోని ఐఏఎస్ అకాడమీలను పరిశీలించానని, రాబోవు రోజుల్లో ముస్లిం విద్యార్థులకు ఉచిత ఐఏఎస్ కోచింగ్ అందిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు వక్ఫ్ ఆస్తులను కాపాడేందుకు సీనియర్ లాయర్లను పెట్టి సిట్టింగ్ కు 5 లక్షల ఖర్చుపెట్టి పోరాడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# అద్దె బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**ఆళ్లగడ్డ అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** ఆర్టీసీ ఉద్యోగులకు ప్రయాణికులు నుండి రక్షణ కల్పించాలి దాడి ఘటనలపై మెతక వైఖరి విడనాడాలి ప్రజలకు అవగాహన కల్పించాలి:- సిఐటియు డిమాండ్ మెరుపు సమ్మె పాల్గొన్న హైర్ బస్ డ్రైవర్లు, నిలిచిన వందలాది బస్సులు కడప జిల్లా లో ఆళ్లగడ్డ డిపోకు హెయిర్ బస్ డ్రైవర్ మహమ్మద్ పై చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి మరొక్కసారి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని బస్ స్టేషన్ల బస్సులను నిలిచి మెరుపు సమ్మెలో ముందలాదిమంది డ్రైవర్లు పాల్గొనడం జరిగిందని ఇప్పటికైనా అధికారులు ఆర్టీసీ ఉద్యోగులందరికీ రక్షణ కల్పించాలని ప్రయాణికులు సమయమనంతో తమ గమ్యస్థానాలకు చేరేలా జాగ్రత్తలు పాటించాలని సిఐటియు ఆధ్వర్యంలో మెరుపు సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, పట్టణ కోశాధికారి పి వెంకట లింగం లతోపాటు యూనియన్ నాయకులు రాజశేఖర్,మధు వీరితో వీరితోపాటు 70 మంది డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందని ఆ పథకాన్ని సీఐటీయూ గా స్వాగతిస్తున్నామని అయితే ఆ రోజు నుంచి డ్రైవర్లకు, కండక్టర్లకు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయని నిన్న కడప జిల్లా కొవ్వూరు సమీపంలో హైర్బస్సు లో అప్పటికే 72 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని, నిలబడే అవకాశం తెలియజేసి బస్సు ఆపకుండా ముందుకు వెళ్లడంతో కొంతమంది ప్రజలను సమీకరించి వెంటపడి బస్సును ఆపి మహమ్మద్ అనే డ్రైవర్ పై దాడి చేసి తల పగలగొట్టడం చాలా



దుర్మార్గమైన చర్య అని రాష్ట్రంలో ఇటువంటి ఘటన జరగడం వలన డ్రైవర్లు,కండక్టర్లు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రయాణికులకు ఏ ఇబ్బందులు కలిగిన అధికారులకు ఫోన్ చేయడం మంచిదే అయితే డ్రైవర్లకు, కండక్టర్లకు రక్షణ కల్పించడం కూడా ప్రధానమైన అంశం అని ఒక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పై ప్రయాణికులు ఈ విధంగా దాడులకు పాల్పడుతుంటే వారిపైన కఠిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో రోజురోజుకు మరింత పెరుగుతున్నాయని ప్రజలకు డ్రైవర్ల పైన, కండక్టర్ల పైన దాడులకు పాల్పడితే శిక్షలు పడేలా జైలుకు వెళ్లేలా చట్టం ఉందని అటువంటి చట్టాన్ని అమలు చేయకపోవడం వలన ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఇప్పటికైనా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రతి ఆర్టీసీ బస్టాండ్ లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రతి బస్సుకు స్టిక్కర్ లేదా రాతపూర్వక హెచ్చరిక గుర్తుచేసేలాగా రాయించాలని అన్నారు ప్రయాణికులు కూడా కొంత ఆలస్యమైనా తమ గమ్యస్థానం చేరేలాగున పూర్తిగా నిండిన బస్సులలో కాకుండా వెనుక బస్సు కోసం సమయం కేటాయించుకునే లాగున ప్రజలు ఆర్టీసీ ఉద్యోగులకు సహకరించాలని ప్రస్తుతం ఉన్న స్విచ్వేషన్ లో ఆన్లైన్ ట్రాన్సాక్షన్, టికెట్ ఇచ్చే సమయం పెరిగిపోతుందని అందుకు సహకరించేలాగున ప్రయాణికులు ఉండాలని, ఇలాంటి ఘటనలు అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని దాడి చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకునేంతవరకు సమ్మె విరమించేది లేదని తెలుపడంతో ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా గారు సిఐటియు నాయకులతో, కార్మికుల తో చర్చించి ప్రజలకు అవగాహన కల్పించేలాగున హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని, ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా మేమే దాడి చేసిన వారిపై కేసులు పెట్టి అరెస్టు అయ్యేలాగున చర్యలు తీసుకుంటామని, అదే విధంగా ప్రజలు కూడా ఆర్టీసీ ఉద్యోగులకు సహకరించి సంస్థ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజె గావాయ్ పై దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన

**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై సుప్రీంకోర్టు ప్రాంగణంలో పాదరక్ష తో జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం గుంతకల్లు మున్సిపల్ ఆఫీస్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మం చేయడం జరిగింది.దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని న్యాయవ్యసపై జరిగిన దాడిగా భావిస్తున్నాం మని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ అన్నారు.భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి పై జరిగిన దాడిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం!దాడి చేసిన వ్యక్తిపై రాజ ద్రోహం కింద కేసు నమోదు చేయాలని కఠినంగా శిక్షించాలని దీని వెనకాల ఉన్న కుట్ర దారులను గుర్తించి సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వ్యక్తిపై కఠినంగా శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. న్యాయవ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం! కావున ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి,భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుం డా కేంద్ర ప్రభుత్వాలు చట్ట పరిధిలో పటిష్టంగా చర్యలు చేపట్టి న్యాయస్థానం న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవిస్తూ, దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడ మైనది. ఈ కార్యక్రమంలో




ఎమ్మార్పీఎస్ గుంతకల్లు పట్టణ మహిళా కమిటీకమిటీ అధ్యక్షురాలు తలారి శిరీష మాదిగ జాయింట్ సెక్రెటరీ జయమ్మ మాదిగ పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు వి ఆది నారాయణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిన్న మాదిగ,మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, ఎస్సీ ఎస్టీ జేఏసీ టౌన్ కార్యదర్శి జన్నే మస్తాన్,కెవిపిఎస్ నాయకులు మాదిగ దాసు మద్దిలేటీ, మాదిగదాసు లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి యువ నాయకులు దాసరి హరిబాబు, క్రిస్టియన్ ఫోరం నాయకులు డానియల్,నాగిరెడ్డి,అబ్బాస్ వెంకటేష్ ప్రభాకర్ పెద్దన్న ఆదినారాయణ సుంకమ్మ ఈరమ్మ అభిరామ్ ప్రమోద్ కుమార్ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో కొనసాగుతున్నబధిరుల వారోత్సవాలు..



**ఆళ్లగడ్డ అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ వైద్యశాల )లో అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలను ఈనెల 6 నుండి 10 వరకు కొనసాగనున్నాయని ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుజాత తెలిపారు బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందికి బధి రుల వారోత్సవాల్లో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. పిల్లలకు వినికిడి లోపం రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. పసిపిల్లలలో చెవి లోపల ఇన్ఫెక్షన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీహాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని

**మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి కి వినతి పత్రం అందజేసిన గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరి ప్రసాద్ యాదవ్**



**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని హనుమేష్ నగర్ లో గల నెంబర్:1 మరియు 2 సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం సెప్టిక్ ట్యాంక్ పుర్తిగా నిండి బ్లాక్ కావడంతో విద్యార్థులు వినియోగించ డానికి.తీవ్ర ఇబ్బందికి గురవు తున్నారని హాస్టల్ చుట్టూ పరిసరాలలో చెత్త చెదారం కాలని ప్రజలు పారవేయడం వలన దుర్గంధం వ్యాపించి విద్యార్థినిలు అనారోగ్యనికి గురి అయ్యే అవకాశం వుంది కావున సమస్య పరిష్కరించాలని కోరుతూ బుధవారం గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం నందు అసిస్టెంట్ కమిషనర్ ఎం. లక్ష్మీదేవి కి గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఆయనతో పాటు సామాజిక కార్యకర్త డాక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాకు చెందిన ఈవీఎం యంత్రాల భద్రతను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్. బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్లోని ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల నాయకులతో కలిసి తనిఖీ చేశారు.గోదాములో భద్రపరిచిన బీ.యూ. సీ.యూ. వివి ప్యాట్ యంత్రాలను నాయకుల సమక్షంలో పరిశీలించిన అనంతరం మళ్లీ భద్రంగా సీజ్ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గోదాములో 24 గంటలు పటిష్ట భద్రత ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, తహశీల్దార్ సలీమా షేక్, ఎలెక్షన్ అధికారులైన సఫీ అహ్మద్, శ్రీనివాలు, ప్రశాంత్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.రాజకీయ పార్టీల తరపున బిజెపి నాయకుడు కె.వి. రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి చి. హెచ్. గంగయ్య, టిడిపి నాయకుడు ఎస్.కె. ఫారీద్ మస్తాన్, వైఎస్సార్ పార్టీ ఇనగలూరి మాల్యాద్రి, ఆమాద్మీ పార్టీ అట్ల బాలాజీ రెడ్డి, జనసేన పార్టీ విజయ్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## మరో 20 రోజుల్లో 24 గంటలు కరెంట్ మరియు 3ఫేస్ పనులు పూర్తి.



**అక్టోబర్ 8 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** 24 గంటల కరెంట్ మరియు త్రీఫేస్ కరెంటు ద్వారా 80వేల మందికి కరెంట్ కష్టాలకు విముక్తి. పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి పనులు అతి త్వరలో ప్రారంభం. నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాత వెల్లంటి గ్రామంలో 3కోట్ల 11లక్షలతో నిర్మించిన నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ విద్యుత్ సబ్ స్టేషన్ వల్ల పాతవెల్లంటి, కొత్త వెల్లంటి, గొల్లకందుకూరు, సజ్జాపురం, కందమూరు గ్రామాల ప్రజలకు ఇక కరెంటు కష్టాలు ఉండవు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఆశీస్సులతో అతి త్వరలో పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి పనులు ప్రారంభమవుతాయి. 18 గ్రామాలు మరియు 1,2,12 డివిజన్ లలో 80 వేల మందికి 24 గంటల కరెంటు మరియు 3 ఫేస్ కరెంటు కష్టాలు ఇక ఉండవు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో తెలుగుదేశం మరియు సీపీఎం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరటి సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన.



**రుద్రవరం అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** అరటి సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఆలమూరు రైతు సేవ కేంద్రంలో ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ దీప్తి అరటి సీకటోక మచ్చతెగులు మరియు అరటిలో ఆయా యాజమాన్య పద్ధతులు అరటిలో బంచ్ కవర్స్, ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం పద్ధతులపై వివరించారు. ఆయిల్ ఫామ్ మేనేజ్మెంట్ మోహన్ రెడ్డి వాటి మార్కెటింగ్ గురించి రైతులందరికీ తెలియజేయడం జరిగింది.ఆళ్లగడ్డ డివిజన్ ఉద్యాన అధికారి దస్తగిరి ఉద్యాన శాఖ యొక్క స్కీమ్స్ వాటి ఉపయోగాలు మొక్కల సబ్సిడీలు, ఆర్కెవివై, తేనెటీగల పెంపకం, మష్రూమ్ కల్టివేషన్, గురించి చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలోమహానంది సైంటిస్ట్ డాక్టర్ దీప్తి ఆయిల్ ఫామ్ కి సంబంధించిన మోహన్ రెడ్డి ఆళ్లగడ్డ ఉద్యాన అధికారి దస్తగిరి , రుద్రవరం వ్యవసాయ అధికారి అయ సుమతి ,ఏఈఓరాజు, ఆలమూరు రైతు సేవ కేంద్రం సిబ్బంది శ్రావణి, ఫణిరాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

# వస్తు సేవ పన్ను తగ్గింపుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి

కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్



**బాపట్ల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పిట్టలవానిపాలెం మండలం చందోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ వస్తు సేవ పన్ను (జిఎస్టి) తగ్గించడం వల్ల ఉత్పత్తులు పెరిగి, ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు .విద్యార్థుల్లో అవగాహన కలిగించేందుకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పఠాన్ ఆయేషా తపశాం ప్రథమ బహుమతి, సుమియా కౌశిక్ ద్వితీయ బహుమతి, రేష్మా నిషా తృతీయ బహుమతి పొందారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని, సామాజిక స్పృహతో ఎదగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా ప్రజలకు సేవ చేయడం ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. మీరు ఉన్నతాధికారులుగా ఎదగాలని, నేను కూడా విద్యార్థి దశలో కృషి చేసి ఐదవ ర్యాంకు సాధించాను. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యమైన సాధించవచ్చు అని ఆయన అన్నారు.జిఎస్టి తగ్గింపుతో వస్తువుల ధరలు తగ్గి కొనుగోళ్లు పెరుగుతాయని, దాంతో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని చెప్పారు. ప్రజల తలసరి ఆదాయం పెరగడం ద్వారా దేశ ఆర్థిక స్థితి మరింత బలపడుతుందన్నారు. పన్ను చెల్లింపుల విధానం, దాని ద్వారా లభించే ప్రయోజనాలపై విద్యార్థులు అవగాహన పొందాలని సూచించారు.వాణిజ్య శాఖ డిడి జి. మురళీకృష్ణ మాట్లాడుతూ, జిఎస్టి తగ్గించడం ద్వారా ప్రభుత్వానికి తాత్కాలిక నష్టం వచ్చినా ప్రజలకు పెద్ద మేలు జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 5 పర్సెంట్ మరియు 18 పర్సెంట్ పన్నులు మాత్రమే అమలులో ఉన్నాయని వివరించారు. విద్యా వ్యవస్థ బలంగా ఉంటేనే సమాజంలోని అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య శాఖ సహాయ కమిషనర్ జి. గ్లోరికుమారి, నోడల్ ఆఫీసర్ గౌరీదేవి, కళాశాల ప్రధానా చార్యులు ఆదిలక్ష్మి, ఉప ప్రధానాచార్యులు సుబ్బారావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట కల్తీ మద్యంపై నిరసన తెలుపుతూ ధర్నా



**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** కల్తీ మద్యం తో ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చలగాటమాడుతుందని నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట కల్తీ మద్యంపై నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించడం జరుగుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఎం డి ఆర్ ఖలీల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎం డి ఆర్. ఖలీల్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వై.వెంకట్రామి రెడ్డి ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించడం జరుగుతుం దని, గుంతకల్లు పట్టణంలోని ఒక మద్యం షాపు లో కల్తీ మద్యం సేవించి మృతి చెందిన పెద్దన్న కుటుంబానికి న్యాయం చేయాలని,మరణించిన పెద్దన్న కుటుంబానికి ప్రభుత్వం తరపున10 లక్షల ఎక్స్ గ్రేషియా కల్పించాలని ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పెద్దల సహకారంతో కల్తీ మద్యం ప్రతి వైన్ షాపులో పుష్కలంగా లభిస్తుందని దాన్ని సేవించిన ప్రజలు మృత్యువాత పడుతు న్నారు.ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారని,కల్తీ మద్యము ను అరికట్టే విధంగా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసు కోవాలని నిరసన తెలుపుతూ గుంతకల్లు పట్టణంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు గురువారం ఉదయం 10 గంటలకు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ విభాగాల నాయకులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు భారీ స్థాయిలో ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## హెచ్ ఐ వి పై అవగాహన సదస్సు



**రామాపురం అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నినీలకంఠరావుపేట్ లోని ఉన్నత పాఠశాల ఉర్దూ నందు అవగాహన సదస్సు జరిగినది హెచ్ఐవి వ్యాప్తి చెంది పద్ధతి మరియు హెచ్ఐవి వ్యాప్తి నివారణ చర్యలు గురించి చర్చించడం జరిగినది ఇందులో హెచ్ఐవి గురించి చర్చిద్దాం హెచ్ఐవి నివారిద్దాం అని నినాదంతో అన్నమయ్య జిల్లా ఓ ఆర్ డబ్ల్యు బి విజయలక్ష్మి పాల్గొని హెచ్ఐవి మరియు టీవీ గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.ఇందులో పిఎస్టియు రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ మజాహరుల్ హక్ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా మరియు కరీముల్లా పాల్గొన్నారు.

# శాస్త్రీయ తేనెటీగల పెంపకం పై శిక్షణ విజయవంతంగా ప్రారంభం







డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి.

**ఎమ్మిగనూరు రూరల్ అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి ):** శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం, నూనెగింజల మిషన్ ఎన్.బిహెచ్ఎం ఆధ్వర్యంలో నేడు బనవాసి వ్యవసాయ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన 30 మంది రైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డా. ఎం. జాన్సన్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాల పాల్గొని తేనెటీగల పెంపక ప్రాధాన్యత, పంటల పరాగసంపర్కంలో వాటి పాత్ర, తేనె ఉత్పత్తి ద్వారా రైతులు పొందగలిగే అదనపు ఆదాయం గురించి డా. కె. రాఘవేంద్ర చౌదరి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవీకే బనవాసి తేనెటీగల శాస్త్రీయ పెంపకం ద్వారా నూనెగింజల పంటల ఉత్పాదకత పెరుగుతుందని, రైతులు లాభదాయకమైన పంటలతో పాటు పర్యావరణ సమతుల్యతను కూడా కాపాడగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. ఎం. జాన్సన్, ఏ.డి.ఆర్., ఆర్.ఏ. ఆర్. ఎస్. నంద్యాల, డా.కే రాఘవేంద్ర చౌదరి కార్యక్రమ సమన్వయకర్త కె.వి.కె బనవాసి, డా. బి. సహదేవ రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్.ఏ.ఆర్.ఎస్., మారుతేరుబీ డా. కె. అశోక్ కుమార్ మరియు డా. మంజునాథ్, సైంటిస్ట్, ఆర్.ఏ. ఆర్.ఎస్., నంద్యాలబీ డా. పి. సుజతమ్మ, కోఆర్డినేటర్, డిఏఏటిటిసి, కర్నూలుబీ శివ శంకర్, డా. ఎన్. మల్లికార్జున రావు, శ్రీ వి. రమేశ్ పాల్గొని విజయవంతం చేశారు. రైతులు చురుకుగా పాల్గొని తేనెటీగల ఉపయోగాలు, సంరక్షణ పద్ధతులపై అవగాహన పొందారు.

## జిల్లా వ్యాప్తంగా చట్ట అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం నింపిన బాపట్ల పోలీస్



**బాపట్ల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ,సైబర్ నేరాలు కొత్త కొత్త రూపాలు దాల్చుతున్నాయి. ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టులు, ఫేక్ ప్రొఫైల్ల ద్వారా మోసాలు విస్తరిస్తున్నాయి. ప్రజలు అవగాహనతో ఉండితేనే ఈ నేరాల నుండి రక్షణ పొందగలరు అని చెప్పారు.మత్తు పదార్థాలు భవిష్యత్తును చెడగొడతాయని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటే విద్యార్థులు సుజన పౌరులుగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే హెల్ప్ లైన్ 1930 కి కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సకాలంలో సమాచారం ఇస్తే బాధితుల సొమ్ము కాపాడే అవకాశం అధికమని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు ఈ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి విద్యార్థుల్లో చట్టపరమైన చైతన్యాన్ని నింపారు.

# పనిచేయని వెటర్నరీ డాక్టర్లు ను వారి సిబ్బందిని సస్పెండ్ చేయాలి

: ప్రజా సంఘాలు




**గోపవరం అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు బద్వేల్ మండలం చెన్నంకేశం పల్లె మరియు తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లను సస్పెండ్ చేయాలి. డివైఎఫ్ఐ దళిత ప్రజా సంఘాలు డిమాండ్ ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో గొర్రెలు మేకలు,బర్రెలుచనిపోయినందుకు గాను ఈ డాక్టర్ల ద్వారా వారికి నష్టపరిహారం ఇప్పించాలి. అని చెన్నం కేశంపల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు ధర్నా నిర్వహించారు. డాక్టర్లపై మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతాం అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని. అన్నారు బద్వేల్ మండలం లోని చెన్నం కేశం పల్లె మరియు తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లు అయినా లక్ష్మీనరసయ్య, పవన్ కుమార్ లు గత నాలుగు నెలల నుండి ఉదయం పూట ఆసుపత్రికి వచ్చి మధ్యాహ్నానికి మూసివేసి వెళ్తున్నరు కనీసం సిబ్బందిని కూడా ఉంచకుండా డాక్టర్లు మరియు సిబ్బందితో సహా హాస్పిటల్ కు తాళం వేసి నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియంచిన్ని మాలమహాసేనరాష్ట్రకార్యదర్శి మీసాలరవి దళితనాయకుడు నాగిపోగునారాయణ లు డిమాండ్ చేశారు.బుధవారం మధ్యాహ్నం సమయంలో చెన్నకేశం పల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు డివైఎఫ్ఐ మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు అక్కడ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు మాట్లాడుతూ ఈ డాక్టర్స్ గతంలో పనిచేసిన వెటర్నరీ హాస్పిటల్ కు సకాలంలో హాజరు కాకుండా ఉదయం మాత్రమే హాజరవుతున్నారు మధ్యాహ్నం నుండి ఆసుపత్రి మూసి వేస్తారు ఉదయం రావడం హాజరు వేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతున్నది గ్రామంలో ఆరోగ్య వైద్యం చేయడం కానీ హాస్పిటల్ నందు పశువులకు వైద్యం అందుచుట అరుదుగా ఉంటుంది ప్రజలు అడిగితే నాకు రాజకీయ అండదండలు అధికారుల అండదండలు వారి సహకారాలు మాకు పుష్కలంగా ఉన్నాయి ఎవరు నన్ను ప్రశ్నించలేరు అని చెప్పుకుంటూ ఉంటారు .ప్రస్తుతంచెన్నకేశంపల్లెలో తిరువెంగళపురంలో ఇద్దరు డాక్టర్లు ఉన్నారు లక్ష్మీనరసయ్య పవన్ కుమార్లు ఉదయం రావడం హాజరు మాస్టర్ నమోదు చేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతుంది మధ్యాహ్నం 12 గంటలకు ఆసుపత్రి మూసి వేయడం . పశువులకు వైద్యం అందక చాలావరకు ఇటీవల గ్రామాలలో వందల సంఖ్యలో గొర్రెలు, మేకలు బర్రెలు అక్కడక్కడ గ్రామాలలో చనిపోవడం జరిగింది ఆ గ్రామస్తులు తగు చర్యలు నిమిత్తం రాతపూర్వకంగా ఇవ్వడం జరిగినది అని వారన్నారు చెన్నకేశం పల్లెలో వైద్యం నిమిత్తం ఒక గంట కూడా ఉండదు పశువులు మేకలు, గొర్రెలు హాస్పిటలకు వ్యాధి నివారణ నిమిత్తం తీసుకువెళ్తే హాస్పిటల్ మూసివేసి ఉంటుంది. ఒకవేళ ఉదయం ఉన్న కూడా టీకాలు మందులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు . పశువులకు వైద్యం అందక బద్వేల్ పట్టణముకు వెళ్లి టీకాలు మందులు తీసుకొనివైద్యం నిమిత్తంవారే చేసుకోవడం జరుగుతుం దన్నారు సదరు డాక్టర్ గారు బద్వేల్ లోని తన సొంత హాస్పిటల్ సుమిత్రానగర్ సీఎస్ఐ చర్చికి ఎదురుగా ఉంటూ విధులకు హాజరు కాకుండా వ్యాపారం చేసుకుంటూ ఉంటాడు మూగజీవాలు చనిపోవుటకు ఈరోజు కారకుడు అయినాడు గ్రామాలలో సంబంధిత అధికారులు పర్యటించి ప్రజల నుండి సమాచారం తీసుకుంటే వారి ఆగడాలు బహిర్గతం అవుతాయి అన్నారు వారు పశువుల డాక్టర్లని గ్రామాలలో ఎవరికి తెలియదు . ఇది వాస్తవం అన్నారు డ్యూటీకి సక్రమంగా రాకుండా ప్రభుత్వం నుండి వేలకు వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్నటువంటి ఈ డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే జీవో నెంబర్ 610 ప్రకారం స్థానికులకు పోస్టింగ్స్ ఇవ్వకూడదని ఉంది కానీ ఈ డాక్టర్లు ఇద్దరూ అధికారాన్ని అడ్డబెట్టుకొని జిల్లా అధికారులకు వేలకు వేల రూపాయల ముడుపులు చెల్లిస్తూ అక్రమ బదిలీలలో ఇక్కడ రావడం జరిగిందన్నారు వీళ్ళిద్దరూ గతంలో పనిచేసిన చోట కూడా ఇలాగే డ్యూటీకి వెళ్తున్నారని వారి పైన ఎందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి. చనిపోయినటు వంటి మూగజీవాలకు వారి ద్వారా నష్టపరిహారం చెల్లించాలని అలాగే డాక్టర్లతో పాటు వారిసిబ్బంది మీదచర్యలుతీసుకోవాలనిలేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శిఎస్కేఆదిల్ .పట్టణనాయకులుసురేష్ .రాజు .పృథ్వీ.సింహాద్రి, కార్తీక్, సుధాకర్ ఖలీల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బుర్రారెడ్డి పల్లె టిడిపి నాయకుడు


న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి



**దొర్నిపాడు అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు న్యాయవాది అయిన కాకర్ల రమేష్ చౌదరి బుధవారంరాష్ట్ర మంత్రి కర్నూలు జిల్లా ఇన్చార్జి అయిన పయ్యావుల కేశవ్ లను అనంత పురం లోనిమంత్రి నివాసంలో కలిసినట్లు ఆయన తెలిపారు,ఈ సందర్భంగా రమేష్ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు, మంత్రితో తెలిపామన్నారు, అదేవిధంగాగ్రామాలలో నెలకొన్న అభివృద్ధి పనుల గురించి మంత్రిదృష్టికి తెలిపినట్లు ఆయన తెలిపారు, ఆయన వెంట వెళ్లిన టిడిపి కార్యకర్తల తోమంత్రిని కలిసినట్లు తెలిపారు.

# బాబు షూరిటీ, మోసం గ్యారంటీ





**: వైఎస్ఆర్సిపి బుట్టా రేణుక**
**నష్టపోయిన రైతులకు తక్షణమే ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోవాలి**

**గోనెగండ్ల మండలం అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** :మండల పరిధిలోని పెద్దమర్రివీడు గ్రామంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక, పార్టి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ, మరియు గ్రామ అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అనుబంధ కమిటీలు చేసి ప్రతి కార్యకర్తను ఒక సైనికులుగా పని చేయాలని ఈ అనుబంధం కమిటీల ముఖ్య ఉద్దేశం. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బుట్టా రేణుక.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు చంద్రబాబు ఇచ్చే ప్రతి హామీ కూడా ఒక షూరిటీ లేని గ్యారంటీ, మోసం గ్యారంటీ అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు గ్యారంటీల పేరిట మోసం చేస్తున్న టీడీపీ నాయకత్వాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు తక్షణమే ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకునే వాళ్ళని,ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు నష్టపోయిన కూడా పట్టించుకునే నాధుడే లేడని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా,అరకొర చేసి సూపర్ సక్సెస్ అని మీటింగ్ లు పెట్టుకోవడం అది మీ ప్రభుత్వానికే చెల్లుబాటని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మొత్తం అమలు చేసిన మేము చెప్పుకోలేకపోయామని, మీరు అర కొర పథకాలు అందజేసి చెప్పుకోవడంలో గొప్ప అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం తీసుకున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని,మా మాజీ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీకి అమలకు గ్యారంటీ ఉంది, కానీ బాబు గారికి మోసం గ్యారంటీ మాత్రమే ఉంది అని ఆమె ఎద్దేవా చేశారు.మురారి రెడ్డి, కృష్ణా రెడ్డి, కాశీ విశ్వనాథ రెడ్డి,బందే నవాజ్, దొరబాబు ,నరసన్న ఆచారి లు మాట్లాడుతూ ఇటీవల రోజుల్లో వెలుగులోకి వచ్చిన లిక్కర్ స్కామ్ కూటమి ప్రభుత్వ అసలు ముఖాన్ని బయటపెడుతుందన్నారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా,కూటమి నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మద్యం కుంభకోణాల్లో మునిగిపోయారని మండిపడ్డారు .మొన్న పోలీసులకు పట్టుబడిన లిక్కర్ సరఫరా రాకెట్‌లో ఉన్న సంబంధాలు ఎవరికి దారి తీస్తున్నాయో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మద్యం నియంత్రణ, మహిళల భద్రత, కుటుంబ సమాజ విలువలకు ప్రాధాన్యత ఇవ్వగా, కూటమి ప్రభుత్వం వచ్చి అవినీతి అక్రమ లాభాలు, రహస్య ఒప్పందాల దారిలో నడుస్తోందని ఆరోపించారు.వైయస్ జగన్ ప్రభుత్వం మాదిరిగా పారదర్శకతతో పనిచేయడం కూటమి నేతలకు సాధ్యం కాదని, ప్రతి రోజూ బయటపడుతున్న స్కామ్‌లు వారి నైతిక పతనానికి నిదర్శనమని,రాష్ట్ర ప్రజలు ఈ లిక్కర్ స్కామ్‌ను గమనించి, కూటమి ప్రభుత్వ అవినీతి పాలనకు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురారి రెడ్డి,గోనెగండ్ల మండల అధ్యక్షులు కేవీ కృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బందే నవాజ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దొరబాబు,రాష్ట్ర సాంస్కృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు చికెన్ రాజా,అల్లా బకాష్, పుట్టపాశం గంగాధర్, అగ్రహారం సర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి జైపాల్ రెడ్డి,పెద్ద మర్రి వీడు నాయకులు నరసన్న ఆచారి, గోనెగండ్ల మండలం బీసీ సెల్ అధ్యక్షులు ధనుంజయ్,గ్రామ అధ్యక్షులు కిష్టన్న గౌడ్,మాజీ సర్పంచ్ దేవేంద్ర,వెంకన్న గౌడ్, గజేంద్ర గౌడ్,మండలడాక్టర్ విభాగం నాయకులు కరీం,దరగల రఫీ, సచివాలయం కన్వీనర్ సుభాన్, కే లోకేష్,మురువణి నాగేష్,ఈ సురేష్ గౌడ్, కుమ్మరి తిమ్మప్ప, కేశన్న,రంగన్న, మండల బీసీ సెల్ నాయకులు నబి, మహబూబ్ బాషా, శిక్షావలి, పెద్దయ్య, లింగన్న, రామలింగప్ప, మాల తిమ్మప్ప,లింగమయ్య,ప్యాకెట్ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ డిఎస్పి కె ప్రమోద్ ఆధ్వర్యంలో చింతలయపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు.



**ఆళ్లగడ్డ అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** గ్రామాలలో అందరూ ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి శాంతియుతంగా జీవించాలి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఆళ్లగడ్డ డీఎస్పీ కె ప్రమోద్ పోలీసులు ప్రజలకు మరింత చేరువై ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐ పి ఎస్ గారి ఆదేశాలమేరకు చింతలయపల్లి గ్రామంలో, కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆళ్లగడ్డ డీఎస్పీ కె ప్రమోద్, సీఐ కొలిమిగుండ్ల మరియు పోలీస్ సిబ్బందితో కలిసి “పల్లె నిద్ర” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఫ్యాక్షనిజం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం, కుటుంబాల వినాశం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి, శాంతియుతంగా జీవించాలనే సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డీఎస్పీ కె ప్రమోద్ మాట్లాడుతూ గ్రామ సమస్యలు, వర్గ వివాదాలు, ఫ్యాక్షనిజం కారణంగా జరిగే అల్లర్లు, హత్యలు వంటి చర్యల వల్ల వ్యక్తులు మాత్రమే కాకుండా కుటుంబాలూ నష్టపోతాయని హెచ్చరించారు. ఫ్యాక్షన్ సంబంధిత కార్యకలాపాలకు దూరంగా ఉండి, గ్రామంలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా గ్రామంలోని రౌడీషీటర్లకు మళ్లీ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ గృహ కార్మికుల సమాఖ్య ( ఐ డబ్ల్యు ఎఫ్ ఏ పి ) సమావేశం




**విజయవాడ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి న్యూస్**ఆంధ్రప్రదేశ్ గృహ కార్మికుల సమాఖ్య ( బి డబ్ల్యు ఎఫ్ ఏ పి ) రాష్ట్ర స్థాయి సాధారణ సమావేశాన్ని విజయవాడలోని గుణద లలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల కార్యనిర్వాహక సభ్యులు హాజరై, సమాఖ్య పురోగతి, నాయకత్వ వ్యవస్థ బలోపేతం, గృహ కార్మికుల హక్కుల కోసం తీసుకోవాల్సిన భవిష్యత్ కార్యక్రమాలు గురించి చర్చించారు. ప్రధానంగా సభ్యత్వాల పునరుద్ధరణ, కొత్త సభ్యుల చేర్పు, కార్మిక శాఖా మంత్రికి సమర్పించిన గృహ కార్మికుల ముసాయిదా చట్టంపై అనుసరణ చర్యలు, రాష్ట్ర స్థాయిలో గృహ కార్మికుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు తదితర అంశాలు చర్చించబడ్డాయి. ఈ సమావేశంలో – విజయవాడ: సిస్టర్ లలిత, సిస్టర్ సరిత, లక్ష్మీప్రియ, 20 మంది నిర్వాహక సభ్యులు – విజయనగరం: వరలక్ష్మి, 6 మంది కార్యనిర్వాహక సభ్యులు – గుంటూరు: ఉమా మహేశ్వరి, 7 మంది కార్యనిర్వాహక సభ్యులు వనరుల వ్యక్తిగా మాంట్‌ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ ( ఎం ఎస్ ఐ ) నుండి సిస్టర్ జెనెస్టస్ శిక్షణ ఇచ్చి, సంఘ పెద్దల నైపుణ్యం, విధాన పరిరక్షణ, నాయకత్వ అభివృద్ధి గురించి సూచనలు ఇచ్చారు. సమాఖ్య రాష్ట్రవ్యాప్తంగా గృహ కార్మికుల గుర్తింపు, హక్కులు మరియు గౌరవం కోసం కృషిని కొనసాగిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజె గవాయ్ గారిపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**భారతదేశ చరిత్రలో ఇది ఒక చీకటి దినం**
**నిందితుడిని కఠినంగా శిక్షించాలి:బైనేని శ్రీనివాస రాజు**

**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**:భారతదేశపు అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడికి యత్నించడం అనేది భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశంలో ఒక చీకటి దినంగా బి.ఎస్.పి గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జి బైనేని శ్రీనివాసరాజు అభివర్ణించారు.బుధవారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సామాజిక నేపథ్యం నుండి వచ్చి దేశ సామాజిక పరివర్తనలో భాగంగా ఎన్నో చట్టాలను తీసుకొని వచ్చిన సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి యత్నం అనేది భారతదేశం పై దాడి యత్నంగా పరిగణించడమే, మతోన్మాద మూకలు మత చాందసవాదంతో మతమే ప్రధానంగా భావిస్తూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం అనేది ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం అని ఆయన అన్నారు.ఈనెల ఆరో తారీఖున అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులో ఒక కేసు విచారణ జరుగుతుండగా చీఫ్ జస్టిస్ గవాయ్ పై 71 ఏళ్ల సీనియర్ న్యాయవాది రాకేష్ కిషోర్ తన కాలి బూటును విసరడానికి ప్రయత్నించడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే కళంకం ఇలాంటి దాడియత్నా లు అనేవి క్షమించరాని నేరంగా పరిగణించాలని, నిందితుడి బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని రద్దు పరచి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఇలాంటి దాడులు మా యొక్క మనోధైర్యాన్ని, విలువైన కోర్టు సమయాన్ని ప్రభావితం చెయ్యలేవు అని చెప్పడం అనేది సీజేఐ గవాయ్ హుందాతనానికి నిదర్శనం అని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిఎస్పీ గుంతకల్లు నియోజక వర్గం ఉపాధ్యక్షురాలు ఎం. జామిని,పట్టణ అధ్యక్షుడు బోయ



రాధాకృష్ణ, పట్టణ ఇంచార్జిలు ఎల్సిహెచ్. సుధాకర్, జె.విల్సన్ బాబు, పట్టణ ఉపాధ్యక్షురాలు వడ్ల సాజిదా బేగం,సీనియర్ నాయకులు కురువ మల్లికార్జున,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకర్లపూడి గ్రామ నాయకులు ముద్రగడ గిరిబాబును సత్కరించారు



**కాకినాడ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, గ్రామస్థులు రాసంశెట్టి రంగా ఆధ్వర్యంలో వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కిర్లంపూడి లోని మాజీ మంత్రి, వైసీపీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం నివాసంలో కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలపడాలంటే అందరూ ఐక్యంగా, సమిష్టిగా పని చేయాలని, వైసీపీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని, పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పని చేయాలని ఆయన సూచించారు.రాసంశెట్టి రంగా ఆధ్వర్యంలో గ్రామస్తులు గిరిబాబును పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.

# కూటమి పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**– సంక్షేమ ఫలాలతో ప్రతీ ఒక్క లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం**
**– ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత కూటమిది**
**– ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**





**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి సారధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పథంలో పయనిస్తుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ,స్థానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు.రణస్థలం మండల కేంద్రంలో వార్డు, గ్రామ సచివాలయం సిబ్బందితో నిర్వహించిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. .పంచాయతీలో కూటమి ప్రభుత్వం హయంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు , ఎంపీ అప్పలనాయుడు ప్రవేశ పెట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి , జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడాది కాలంలోనే పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళల సంక్షేమానికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ,ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఒక్క చదువుకున్న ఆడపిల్లలకు 15000 అందించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కొనియాడారు. అన్నదాతకు అండగా నిలిచేందుకు అన్నదాత సుఖీభవలో భాగంగా 20000 , ప్రతి ఒక్క రైతుకు సాఫీగా పంట సాగు చేసుకునేందుకు యూరియా పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జలజీవన్ మిషన్ లో భాగంగా నగరపాలెం, బండిపాలెం, పిట్టపాలెం, చిన్న లంకపేట బావ రాజుపాలెం, రణస్థలం, సీతంపేట వాటర్ ట్యాంక్స్యాంకు పైప్ లైన్ ల కొరకు మూడు కోట్ల రూపాయలు మంజూరై పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆటో సోదరులకు అండగా నిలిచేందుకు వారి ఖాతాలలో రూ. 15 వేలు అందించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లులు బీటి రోడ్లు వేసి గ్రామాలను సర్వాంగ సుందరంగా మార్చడం జరిగిందన్నారు..రాబోయే రోజుల్లో రోడ్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ , గ్రామ శాఖ అధ్యక్షులు మహా దాసు రమణయ్య , ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ , కెల్ల హేమంత్ , సచివాలయం సిబ్బంది, సెక్రటరీ జీవన్ కుమార్ , వార్డ్ నెంబర్ వెంకట్రావు , చిన్నారావు , కరిమజ్జి చంద్రినాయుడు , వాళ్ళ రమణ , లంక రామారావు , అప్పారావు , సీతారాం , పచ్చిపాల పెంటయ్య , రౌతు రమణ , గోర్లే హరి , ఫీల్డ్ అసిస్టెంట్ భాష , శ్రీను , కోటి , అప్పారావు , శంకర్ , జనసేన నాయకులు ప్రసాద్ , మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం

ప్రారంభించిన వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరి, బదిరెడ్డి గోవింద్



**కాకినాడ అక్టోబర్ 08 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పట్టణంలో జెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా దేవి మండపం వద్ద భవ్యమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ గిరి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 15 సంవత్సరాలుగా ఏలేశ్వరం లింగవరం కాలనీ నందు జువ్విన వీర్రాజువీర్రాఘవమ్మ దంపతులు పుర ప్రజల సహకారంతో దేవి నవరాత్రుల అనంతరం ఈ అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జెవిఆర్ ట్రస్ట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని జువ్విన వీర్రాజు, వీర్రాఘవమ్మ దంపతులు తెలిపారు. భక్తులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని దేవి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు, కర్రోతు రాంబాబు, సఖిరెడ్డి బుజ్జి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పేరవరం గ్రామంలో ఆగ్నిప్రమాదం

౨ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అండగా

**కాకినాడ అక్టోబర్ 8 ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం: ఇటీవల ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో గ్రామానికి చెందిన వేమగిరి చిన్ని ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ వెంటనే ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 50 కిలోల బియ్యం కూడా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మీ మొబైల్ యాప్ ద్వారా క్షణాల్లో మేఘ సందేశం తెలుసుకోవచ్చు

: డాక్టర్ కె రాఘవేంద్ర చౌదరి
పిడుగు'లాంటి వాతావరణ సమాచారాన్ని
క్షణాల్లో తెలుసుకోవడానికి వాతావరణ శాఖ ఏర్పాటు





**ఎమ్మిగనూర్ రూరల్ అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి ):** ప్రస్తుతం భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కడ ఎప్పుడు వర్షం కురుస్తుందో. ఎక్కడ మేఘ విస్ఫోటం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక చోట ఎండ వస్తే మరో చోట జోరు వాన కురుస్తోంది. పిడుగు'లాంటి వాతావరణ సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవడానికి వాతావరణ శాఖ ప్రత్యేక వెబ్సైట్లు రూపొందించిందని. వాటి ద్వారా మీ ప్రాంతంలో వర్షం పడుతుందా? లేదా అని అంచనా వేయొచ్చని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి దూరదర్శన్ తో తెలిపారు. దామిని యాప్:- 1. దామిని యాప్ ద్వారా పిడుగుల సమా చారం తెలుసుకోవచ్చు.మనకు 20 కి. మీ. నుంచి 40 కి.మీ. పరిధిలో పిడుగు పడే అవకాశం ఉంటే తెలుసుకోవచ్చు. 1. ఎరుపు:రాబోయే ఏడు నిమిషాల్లో 2. పసుపు: 14 నిమిషాల్లో 3.నీలం: 21 నిమిషాల్లో పిడుగు పడేందుకు ఆస్కారం ఉన్నట్లు అని అన్నారు. చరవాణికి వివరాలు:- సమీపంలోని ఏ డబ్ల్యు ఎస్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ అంచనాలు జారీ వెబ్సైట్లో ఫోర్కాస్ట్పై క్లిక్ చేసి 24, 48 గంటల ముందస్తు వాతావరణ పరిస్థితి తెలుసుకోవచ్చు. 24 గంటల్లో కురిసిన వర్షపాతం, ఉష్ణోగ్రతలు కూడా తెలుస్తాయి. చరవాణు లకు సందేశాలు పంపిస్తోంది. పిన్కోడ్'తో సమాచారం:- వెబ్సైట్లో హెచ్చరికలు (వార్నింగ్స్, నౌకాస్టులోకి వెళ్లి జిల్లాలు, సబ్ డివిజన్ల వారీగా సమాచారం తెలుసుకో వచ్చు. పిడుగులు, వర్షాలు, ఈదురు గాలులు తదితర హెచ్చరికల వివరాలు అందుబాటులో ఉంటాయి. 1. పచ్చ రంగు ఉంటే సాధారణం, పసుపు వర్ణంలో ఉంటే అప్రమత్తంగా ఉండాలని., ఆరెంజ్ అయితే భారీ వర్షాలు, వరద ముప్పు ఉందని, ఎరుపు అయితే చర్యలు తీసుకోవాలని అర్థం వస్తుంది. 1. దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణ ప్రాంతాల కోసం ఐఎండీ ప్రత్యేకంగా అంచనాలు జారీ . 35 32 పట్టణం పేరు ఎంపిక చేసుకొంటే సరిపోతుంది. ప్రాంతం. పిన్కోడ్, గ్రామ పంచాయతీ, వీటిలో ఏదైనా ఎంపిక చేసుకొని అంచనాలు తెలుసుకో వచ్చు. వాతావరణ హెచ్చరికలు,ఏ సమయానికి ఎంత వర్షం కురిసే అవకాశం ఉంది.ఉష్ణోగ్రతల్లో హెచ్చతగ్గులు, మేఘాలు, గాలుల వేగం తదితర వివరాలు ఇట్టే తెలిసిపోతాయి అని తెలిపారు.

# ముగిసిన పుణ్యప్రాణి వారోత్సవాలు...







జంతువులను వేటాడడం విక్రయించడం నేరం..!
డిఆర్ఓ రవీంద్రబాబు

**మర్రిపాడు అక్టోబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** అటవీశాఖ నెల్లూరు వారి ఆదేశాల మేరకు ఆత్మకూర్ రేంజ్ అధికారి సూచనలు మేరకు ఆత్మకూర్ రేంజ్ మండల కేంద్రమైన మండల వ్యాప్తంగా ఈనెల రెండో తేదీ నుంచి 8వ తేదీ వరకు డిఆర్ఓ రవీంద్రబాబు ఆధ్వర్యంలో 71 వ వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించారు చివరి రోజైన బ్రాహ్మణపల్లి ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణి వారోత్సవాలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంపద మరియు వన్యప్రాణులకు హాని కలిగించొద్దని ఆయన అన్నారు. అదేవిధంగా వన్యప్రాణి రక్షణ చట్టం 1971 షెడ్యూల్ 1 ప్రకారం పులి, ఏనుగు, నెమలి, మొదలైన అడవి జంతువులను వేటాడడం, విక్రయించడం నేరం ఈ నేరానికి పాల్పడిన వారికి మూడు నుండి ఏడు లక్ష రూపాయలు విధిస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, ఎఫ్ బి ఓ పరబ్రహ్మం, శివకుమారి, స్టైకింగ్ స్పోర్ట్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఆక్రందన..

రహదారిపై రాకపోకలు పునరుద్ధరించాలి
పోడూరు మండలం తూర్పుపాలెం 5వ వార్డు పరిధిలో..
రహదారిపై ఆక్రమణలు తొలగించాలంటూ మహిళల ఆందోళన
ప్రభుత్వ భూములపై పెచ్చిమీరుతున్న ఆక్రమణలు
అధికారులు అలసత్వం..స్థానిక ప్రజాప్రతినిధులు అండదండలే కారణం





**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, అక్టోబర్- 08 :** ప్రభుత్వ భూమి ఆక్రమణలపై స్థానికులు ఆక్రందన వినే అధికారులు కరవయ్యారు. ప్రభుత్వ భూములను భద్రత కల్పించాల్సిన అధికారులే అభద్రతాభావం విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో స్థానికులకు ఇబ్బంది తప్పడం లేదు. అధికారుల అలసత్వం స్థానిక ప్రజాప్రతినిధులు అండదండలతో ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు ఆ స్థలంపై ఆక్రమణదారుల డేగ కన్ను పడినట్లే. అధికారుల అలసత్వం, స్థానిక నాయకుల అండదండలు వెరసి ప్రభుత్వం భూమి ఆక్రమణ గురవుతోంది. నన్నెవరూ ఏం చేస్తారనే ధోరణిలో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ఒకరిని చూసి మరొకరు అసలుమినా భూమి కనిపిస్తే చాలు ఆక్రమించేయడమే పరిపాటిగా మారింది. స్థానికులు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడమే వారికి మరింత బలం చేకూరుతుంది. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే పట్నట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. తీరా రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా జర మామూలే అన్నట్లు అధికారులు మౌనం పాటిస్తున్నారు. ఈ ఉదాంతం పోడూరు మండలం తూర్పుపాలెం 5వ వార్డు పరిధిలోని ప్రభుత్వ భూమిని ఒకరిని చూసి మరొకరు పోటీపడి మరి ఆక్రమించిన ఘటన చోటుచేసుకుంది. గత 80 ఏళ్లుగా సుమారు 12 అడుగుల అనుసంధాన (లింక్) రహదారి ఉంది. ఇది తూర్పు వైపున ఉన్న పంచాయతీకి చెందిన తూర్పుపాలెం నుంచి పోడూరుకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి కంకర రహదారిగా ఉంది. గత నుంచి పూర్వీకులు నడక, వాహనాలు ( ట్రాక్టర్లు) వెళ్లేందుకు వీలుగా పంటబోదుకు త్వరలో ఏర్పాటు చేసి ఈ రహదారిని స్థానికులైన సుమారు 60 కుటుంబాలవారు ఉపయోగిస్తున్నారు. స్థానికులైన బాలం శ్రీనివాసు, బొక్కా లలితా దేవి వీరిరువురు వారికి ఇంటికి ఎదురు రహదారికి అవతల వైపు ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడంతో పాటు స్థానికులు నిత్యం రాకపోకలకు ఉపయోగించే రహదారిని బరకాలతో బంధించారు. దీంతో రాకపోకలు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీరా ధైర్యం చేసి కొందరు స్థానికులు ఆక్రమణదారులను పరకాల తొలగించి రాకపోకలు పునరుద్దించాలని కోరగా అగౌరపరిచేలా దూషించారని తెలిపారు. వారం రోజుల క్రితమే ఈ ఘటనపై స్థానిక పంచాయతీ కార్యదర్శి సర్పంచులకు విన్నపించినా పట్టించుకోలేదని, తామంతా చేసేది లేక ఈనెల 6వ తేదీన పోడూరు, ఆచంట తహసీల్దార్లు, కలెక్టర్లలకు పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఏ అధికారి వచ్చి రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించట్లేదని స్థానికులు ఆపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎందరికో రాకపోకలకు అవసరమైన రహదారిపై ఆక్రమణలను తొలగించి స్థానికులు కోరుతున్నారు. దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబును వివరణ కోరగా తూర్పు పాలెం లో రహదారిపై ఆక్రమణను పరిశీలించి స్థానిక వీఆర్వో పంచాయతీ కార్యదర్శి, సర్వేర్ల సహకారంతో తగిన చర్యలు వెంటనే తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలను ఉపేక్షించేది లేదని తెలిపారు.

# ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం'

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్
చిన్నారులు, ప్రజల భద్రతకు ఎస్పీ గారి కీలక సూచనలు

**రాయచోటి,అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు, నీటి కుంటలు, బోర్లు వంటి ప్రమాదకర ప్రదేశాలకు పిల్లలను వెళ్లనీయకూడదని హెచ్చరించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పేకాట, కోడి పందాలు, గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు, నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఎక్కడైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజల సహకారమే నేరాలను అరికట్టే అసలు బలం. "ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం అన్నారు"



## మల్లెం వీధిలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన టీడీపీ టౌన్ కోశాధికారి మల్లెం మురళీకృష్ణ ........

పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా..........
మహిళ పోలీస్ సౌభాగ్య లక్ష్మీ పాల్గొన్నారు.



**చాగలమర్రి , అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు యం.ఎస్ అన్సర్ బాషా , టౌన్ కోశాధికారి మల్లెం మురళీకృష్ణ ఆధ్వర్యంలో మల్లెం వీధిలో 3,4వ వార్డ్ లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , టౌన్ కోశాధికారి మల్లెం మురళీకృష్ణ , టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ , సచివాలయ మహిళ పోలీస్ సౌభాగ్య లక్ష్మీ , మల్లెం శ్రీహరి , మల్లెం దయానంద రమేష్ , అలాంస గారి హనీఫ్ , పీరమ్మ గారి గౌస్ మోహిద్దిన్ పార్టీ అభిమానులు , పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రి చెంచుకాలనీలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు

పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా.........



**చాగలమర్రి , అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు యం.ఎస్ అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , జెట్టి కుమార్ ఆధ్వర్యంలో చెంచుకాలనిలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చాగలమర్రి పట్టణ 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , టీడీపీ యువ నాయకుడు జెట్టి కుమార్ , జెట్టి సురేష్ , జెట్టి సాయి , పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పీరమ్మగారి గౌస్ మొహిద్దిన్ , విఆర్ఓ సుబ్బరాయుడు ,వీరయ్య , ఫారూక్ , బారిక్ చామల్ మినరల్ వాటర్ హుస్సేన్ సా , పార్టీ అభిమానులు , పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జన్ని పిచ్చమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన...!

కొప్పాల రఘు



**నెల్లూరు అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్ )** బుజబుజ నెల్లూరు, శ్రీకృష్ణ చైతన్య నగర్ లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దళిత నేత జన్ని రమణయ్య తల్లి గారైన కీర్తిశేషులు జన్ని పిచ్చమ్మ గారి ఉత్తం క్రియలకు బుధవారం హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ ఆమె చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.

## సూపర్ జీఎస్టీపై అవగాహన....!




**ఆత్మకూరు, అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపల్ పరిధిలోని డాక్టర్ ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీ వరకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న జీఎస్టీ 1.0లోని పలు అంశాలను జీఎస్టీలో ఉన్న 4 స్లాబులు 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం గురించి వివరిస్తూ 20లోని 5 శాతం, 18 శాతం రెండు స్లాబులు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చిన పనుల విధానాలు సామాన్య ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు మెకిన్ ఇండియా ఆత్మ నిర్బర్ భారత్, డిజిటల్ ఇండియా 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 వంటి కార్యక్రమాల గురించి వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులరెడ్డి వివరించారు. సూపర్ జీఎస్టీ ద్వారా ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సూపర్ సేవింగ్స్ ఎలా పొందవచ్చును, ప్రత్యక్ష పన్నులు, పరోక్ష పన్నులు మధ్య ఉన్న తేడాలని ఎకనామిక్స్ లెక్చరర్ అంకమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుప్రియ, డాక్టర్ ప్రసాద్, రేణుక, వెంకట్, యల్లయ్య, రవి, విజయకుమారి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను సత్కరించిన మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు.



**ఆత్మకూరు, అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్:)** స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్రలో ఆత్మకూరు మున్సిపాలిటి అవార్డు అందుకోవడంతో మున్సిపల్ కమిషనర్ సీ గంగా ప్రసాద్ ను మంగళవారం మున్సిపల్ వర్కర్స్ ఏఐటియుసీ మున్సిపల్ కార్మికులు, నాయకులు ఆయన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటిలో సిబ్బంది, కార్మికులు సమిష్టి కృషితోనే ఈ అవార్డు లభించిందని, ఇలాంటి అవార్డులు భవిష్యత్తులో మరెన్నో సాధించేందుకు అందరం కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆత్మకూరు కార్యదర్శి బెల్లంకొండ హజరత్తయ్య, ప్రచార కార్యదర్శి దొమ్మరాజు వాసు, కె నాగేంద్ర, ట్రెజరర్ ఎం చెంచయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ప్రజా రవాణాలో ఆర్టీసీ బస్సుల తర్వాత ఆటోలే కీలకం..








- బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీ గ్రాండ్ సక్సెస్...!
- ఆటోలో ప్రయాణించిన వేమిరెడ్డి దంపతులు...!
- కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక రాష్టంలో రహదారులపై గుంతలు పూడ్చడానికి 1400 కోట్లు వెచ్చించాం...!
- అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం....!
- గత ప్రభుత్వ హయాంలో 20 వేలున్న గ్రీన్ ట్యాక్స్ ను కూటమి ప్రభుత్వం 3 వేలకు తగ్గించింది....!
- ఆటో డ్రైవర్ల కోసం గత ప్రభుత్వం 260 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... సీఎం చంద్రబాబు గారు.. 435 కోట్లు వెచ్చించారు....!

**కోవూరు అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి న్యూస్)** – కోవూరు నియోజకవర్గంలో 2,795 మంది ఆటో సోదరులకు 4 కోట్ల19 లక్షల 25 వేల ఆర్థికసహాయం అందించాం. – బుచ్చిరెడ్డి పాళెం ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో వేమిరెడ్డి దంపతులు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్టంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు. ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొనేందుకు బుచ్చిరెడ్డి పాళెం పట్టణం టోల్ ప్లాజా వద్దకు చేరుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లకు ఆటో డ్రైవర్లు మరియు తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, పుష్ప గుచ్చాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం ప్రసన్న అనే మహిళా ఆటో డ్రైవర్ ఆటోలో కూర్చొని ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అటు టోల్ ప్లాజా నుంచి ఇటు నారాయణాద్రి లే అవుట్ వరకు బుచ్చి పట్టణం మీదుగా దాదాపు 500 లకు పైగా ఆటోలతో ఆటో సోదరులు నిర్వహించిన భారీ ర్యాలీలో సంక్షేమ సారధి చంద్రబాబు జిందాబాద్, వేమిరెడ్డి దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా రవాణా రంగంలో లో కి ఎంత ప్రాధాన్యత వుందో ఆటో వ్యవస్థ కూడా అంతే ముఖ్యమైందన్నారు. రవాణా కోసం ప్రజలు బస్సుల తర్వాత ఎక్కువగా ఎక్కేది ఆటోలేనన్నారు. రాష్టం ఆర్థిక ఇబ్బందులలో వున్నా ఆటో సోదరులను ఆదుకోవాలన్న ఏకైక లక్ష్యంతో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని అమలు చేసి సిఎం చంద్రబాబు నాయుడు గారు కార్మికుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 10 వేలు యిస్తే కూటమి ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా ఆటో సోదరుల అకౌంట్లలో 15 వేలు జమ చేసి ఆదుకున్నారనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది ఆటో సోదరుల ఖాతాల్లో రూ.435 కోట్లు అందజేస్తే ఒక్క నెల్లూరు జిల్లాలోనే 17వేల 409 వేల మందికి 26.11 కోట్లు జమ చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో కోవూరు నియోజకవర్గంలో 2 వేల,795 మంది ఆటో సోదరులకు 4 కోట్ల 19 లక్షల 25 వేల ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ఆటో సోదరుల పక్షాన ధన్యవాదాలు తెలియచేసారు. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నామని పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, మత్స్యకారసేవలో తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటేనే భయపడే పడే పరిస్థితి వుండేదన్నారు. గతంలో 20 వేలున్న గ్రీన్ ట్యాక్స్ ను కూటమి ప్రభుత్వం 3 వేలకు తగ్గించిందన్నారు. ఆటో డ్రైవర్ల కోసం గత ప్రభుత్వం 260 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... సీఎం చంద్రబాబు గారు.. 435 కోట్లు అందించారన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అధికారం చేపట్టగానే తొలి సంతకం ద్వారా మెగా డిఎస్సికి శ్రీకారం చుట్టి రాష్ట వ్యాప్తంగా 15,941 మంది ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో 67 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. ఆర్థికంగా సవాళు ్లన్నా.. ఊహించని స్థాయిలో సంక్షేమం, అభివృద్ధి అందిస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తూ రాష్టాన్ని అన్ని రంగాల్లో టాప్‌లో నిలిపేలా కష్టపడుతున్న సీఎం చంద్రబాబు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారికి, మంత్రి నారా లోకేష్ కు అండగా నిలిచి స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి, వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, బుచ్చి వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, బుచ్చి రూరల్ మరియు అర్బన్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్ గుత్తా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కేశం పల్లె తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లను సస్పెండ్ చేయాలి

– డివైఎఫ్ఐ దళిత ప్రజా సంఘాలు డిమాండ్




**బద్వేల్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం లోని చెన్నకేశ0 పల్లె మరియు తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లు అయినా లక్ష్మీనరసయ్య, పవన్ కుమార్ లు గత నాలుగు నెలల నుండి ఉదయం పూట ఆసుపత్రికి వచ్చి మధ్యాహ్నానికి మూసివేసి వెళ్తున్న డాక్టర్లు మరియు సిబ్బందిని తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో చెన్నకేశం పల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు డివైఎఫ్ఐ మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు అక్కడ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు మాట్లాడుతూ...... ఈ డాక్టర్స్ గతంలో పనిచేసిన వెటర్నరీ హాస్పిటల్ కు సకాలంలో హాజరు కాకుండా ఉదయం మాత్రమే హాజరవుతున్నారు మధ్యాహ్నం నుండి ఆసుపత్రి మూసి వేస్తారు ఉదయం రావడం హాజరు వేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతున్నది గ్రామంలో ఆరోగ్య వైద్యం చేయడం కానీ హాస్పిటల్ నందు పశువులకు వైద్యం అందుచుట అరుదుగా ఉంటుంది ప్రజలు అడిగితే నాకు రాజకీయ అండదండలు అధికారుల అండదండలు వారి సహకారాలు మాకు పుష్కలంగా ఉన్నాయి ఎవరు నన్ను ప్రశ్నించలేరు అని చెప్పుకుంటూ ఉంటారు పశువులకు వైద్యం అందక చాలావరకు ఇటీవల గ్రామాలలో వందల సంఖ్యలో గొర్రెలు, మేకలు బర్రెలు చనిపోవడం జరిగిందన్నారు ఆ గ్రామస్తులు తగు చర్యలు నిమిత్తం రాతపూర్వకంగా ఇవ్వడం జరిగినదని వారన్నారు చెన్నకేశం పల్లెలో వైద్యం నిమిత్తం ఒక గంట కూడా ఉండదు పశువులు మేకలు, గొర్రెలు హాస్పిటల్కు వ్యాధి నివారణ నిమిత్తం తీసుకువెళ్తే హాస్పిటల్ మూసివేసి ఉంటుంది టీకాలు మందులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు . రైతులు పశువులకు వైద్యం అందక బద్వేల్ పట్టణముకు వెళ్లి టీకాలు మందులు తీసుకొని వైద్యం నిమిత్తం వారే చేసుకోవడం జరుగుతుందన్నారు సదర్ డాక్టర్ గారు బద్వేల్ లోని తన సొంత హాస్పిటల్ సుమిత్రానగర్ సీఎస్ఐ చర్చికి ఎదురుగా ఉంటూ విధులకు హాజరు కాకుండా వ్యాపారం చేసుకుంటూ ఉంటాడు మూగజీవాలు చనిపోవుటకు కారకుడు అయినాడు గ్రామాలలో సంబంధిత అధికారులు పర్యటించి ప్రజల నుండి సమాచారం తీసుకుంటే వారి ఆగడాలు బహిర్గతం అవుతాయి అన్నారు వారు పశువుల డాక్టర్లని గ్రామాలలో ఎవరికి తెలియదు . ఇది వాస్తవం అన్నారు డ్యూటీకి సక్రమంగా రాకుండా ప్రభుత్వం నుండి వేలకు వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్నటువంటి ఈ డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే జీవో నెంబర్ 610 ప్రకారం స్థానికులకు పోస్టింగ్స్ ఇవ్వకూడదని ఉంది కానీ ఈ డాక్టర్లు ఇద్దరూ అధికారాన్ని అడ్డబెట్టుకొని జిల్లా అధికారులకు వేలకు వేల రూపాయల ముడుపులు చెల్లిస్తూ అక్రమ బదిలీలలో ఇక్కడ రావడం జరిగిందన్నారు వీళ్ళిద్దరూ గతంలో పనిచేసిన చోట కూడా ఇలాగే డ్యూటీకి వెళ్తున్నారని వారి పైన ఎందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చనిపోయినటువంటి మూగజీవాలకు వారి ద్వారా నష్టపరిహారం చెల్లించాలని అలాగే డాక్టర్లతో పాటు వారి సిబ్బందిని కూడా సస్పెండ్ చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ పట్టణ నాయకులు సురేష్ ఎస్కే ఖలీల్ భాష,రాజు, పృథ్వి, సింహాద్రి, కార్తీక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్ ఇప్పుడు ట్రెండ్ డిపాజిట్ ఏమీ లేకుండా 795 రూపాయలతో ట్రిప్ ఇస్తున్న కార్ 24 ట్రావెల్స్....

విశేష ఆదరణ పొందుతూ...ప్రతి ఊరికి
వారి సర్వీస్ విస్తరించడం సంతోషకరము....!





**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** ఉపాధి కోసం ఎదురు చూడకుండా సంపద సృష్టించడం ఎలా అని నేడు యువత ఆలోచించే తీరు స్ఫూర్తిదాయకం.. అశోక్ కి వినీత్ కి హృదయపూర్వక అభినందనలు.. కిషోర్ గునుకుల-జనసేన కావలి ముసునూరు వద్ద కార్ 24 ట్రావెల్స్ నూతన బ్రాంచ్ ను జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ చేతుల మీదుగా ప్రారంభించారు. మొన్న నెల్లూరులో,నిన్న ఒంగోలు లో నేడు కావలి లో వ్యాపారం విస్తరిస్తూ పోతున్న అశోక్ కావలి లో కార్ 24 ట్రావెల్స్ నూతన బ్రాంచ్ ని వినీత్ తో ప్రారంభించడం అభినందనీయం... యువత ఉపాధి కోసం ఎదురు చూడకుండా ప్రజల పల్స్ పట్టుకొని నూతన వ్యాపార ఒరవడిని ప్రారంభించిన అశోక్ కి వినీత్ కి అభినందనలు తెలిపి, వారి వ్యాపారం విజయవంతంగా సాగాలని కోరుకున్నారు. ఇదే సర్వీస్ సెంటర్ వద్ద కారు/ బైక్ సర్వీస్ వాటర్ వాష్ కూడా సముచితమైన రేట్లు అందిస్తున్నారని కావలి పట్టణ వాసులు అందరూ యువతను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

## ప్రసాదరాజు కుమారుడి వివాహ వేడుకకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి.



**భీమవరం అక్టోబర్ 8 ప్రజాజ్యోతి ప్రతినిధి :** నరసాపురం వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కుమారుడి వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు.భీమవరం పెదఅమిరం శ్రీ రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు దివ్య, కృష్ణంరాజులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించినారు. నిడదవోలు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి యాంప్లిఫైయర్ స్పీకర్ అందచేత..!



**ఆత్మకూరు, అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపల్ పరిధిలోని 19వ శివాలయం వీధిలో నిర్మాణం జరుగుతున్న శ్రీ పాండురంగ స్వామి దేవాలయానికి డాక్టర్ వింజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ ప్రణీత్ యాంప్లిఫైయర్, స్పీకర్ అందచేశారు. ట్రస్టు సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ ల చేతుల మీదుగా బుధవారం దేవాలయ వ్యవస్థాపకులకు అందచేశారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ మధుసూధన్, పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా డీజే పెడితే చర్యలు"




**సీతారామపురం (అక్టోబర్ 8): ప్రజా జ్యోతి న్యూస్** అనుమతులు లేకుండా డీజే సౌండ్ సిస్టం ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీతారామపురం ఎస్ఐ శివ క్రిష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా డీజే సౌండ్ సిస్టంను ఉపయోగించి, నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనంతో సహా సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని ఎస్ఐ శివ క్రిష్ణారెడ్డి హెచ్చరించారు. పర్మిషన్ పొందినవారు మైకు లేదా ఏదైనా సౌండ్ బాక్స్ లు పరిమిత సంఖ్యలో మాత్రమే వాడాలన్నారు.పండగలైనా, పెళ్లిళ్లైనా డీజే మోతలు లేనిదే వేడుక జరగడం లేదు. కానీ, ఈ శ్రుతిమించిన సంగీతం పెను విషాదాలకు కారణమవుతోంది.నివాస ప్రాంతాల్లో పగలు 55 డెసిబెల్స్, వాణిజ్య ప్రాంతాల్లో 65 డెసిబెల్స్ మించి శబ్దం ఉండకూడదు. మానవ కర్ణానికి 85 డెసిబెల్స్ దాటిన శబ్దం అత్యంత ప్రమాదకరం.ఆసుపత్రులు, పాఠశాలలు, న్యాయస్థానాలు, ప్రార్థనా మందిరాల సమీపంలో డీజేలకు అనుమతి లేదు.

## ఆమదాలవలస ఎస్.బి. ఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెన్షన్ దారులకు , ఖాతాదారుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .ఎస్బిఐ మేనేజర్, సుశాంత్ కుమార్, శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో జరిగిన ఈ కార్యక్ర మం లో సుమారుగా 150 నుంచి 160 మంది వరకు బిపి, మధుమేహ వ్యాధులకు రక్త పరీక్షలు , ఈసీజీ వంటి పరీక్షలు కూడా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఖాతాదారులకు ఆరోగ్యపరమైన శ్రద్ధ వహించాలని మేనేజర్ సుశాంత్ కుమార్ సూచించారు.

## పలువురి విలేకరులకు ఘన సన్మానం



**బద్వేల్ అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి న్యూస్)** వార్త జాతీయ దిన దినపత్రికలో సేవలందిస్తున్న పలువురు మీడియా మిత్రులకు శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు, బుధవారం రాయచోటి నగరంలో జరిగిన కడప/ అన్నమయ్య ఉమ్మడి జిల్లాల సర్కులేషన్ మీటింగ్ కార్యక్రమానికి నెట్ వర్క్ ఇంచార్జ్ మురళి,బ్యూరో రఘునాథ్, సర్కులేషన్ సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఎడివీటి మేనేజర్ గురుప్రసాద్, స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన సర్కులేషన్ మీటింగ్ కు రెండు జిల్లాల విలేకరుల ప్రతినిధులు పాల్గొన్నారు, సర్కులేషన్ మీటింగులో 2025/ సంవత్సరానికి గాను 100 కాపీలు ఒకేసారి చెల్లించిన జమ్మలమడుగు రిపోర్టర్ నరసింహ, బద్వేల్ అర్బన్ రిపోర్టర్ వి, వి, రమణ, పిలేరు రిపోర్టర్ నాగరాజా లకు పలువురి చేతుల మీదుగా తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వస్త్రం, స్వామివారి లడ్డు, వడ ప్రసాదాన్ని అందజేస్తూ వారికి పలువురు విలేకరుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు,ఈ కార్యక్రమంలో పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# రాగోలపల్లి లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు రవాణా జరగలేదు తహసిల్దార్ లక్ష్మి లావణ్య







. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఇసుక అమ్మకాలు

**తాళ్లపూడి,అక్టోబర్8,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం రాగోలపల్లి గ్రామంలో ఎర్రమట్టి తరలిపోతుందని పలు పత్రికలలో ప్రచురించిన వార్త అవాస్తవమని తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగోలపల్లి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి పాతబడటంతో ఆ ప్రాంతంలో కొత్త గుడిని నిర్మించాలని గ్రామస్తులు చందాలు వేసుకుని ఆ ప్రాంతాన్ని చదును చేసుకొనుటకు పనులు ప్రారంభిస్తుంటే బుధవారం రెవెన్యూ శాఖ ఆ ప్రాంతాన్ని పరిశీలించి పంచాయతీ తీర్మానం తీసుకునే వరకు పనులను నిలుపుదల చేయడం జరిగిందని తహసిల్దార్ పేర్కొన్నారు. కొండ ను తవ్వి ఎర్ర మట్టిని తవ్వి తరలించడం జరగలేదని,మట్టిని చదును మాత్రమే చేస్తున్నారన్నారు.అంతేకాకుండా బోట్స్ మాన్ సొసైటీ నుండి స్టాక్ పాయింట్లకు తరలించిన ఇసుకను అక్కడి నుండి టన్ను 297 రూపాయల వరకు అమ్ముకునే విధంగా ప్రభుత్వం ధర నిర్ణయించినట్లు తెలిపారు ఈ సందర్భంగా బుధవారం పలు ఇసుక పాయింట్లు పరిశీలించడం జరిగిందని అధిక ధరలకు ఇసుకను విక్రయించడం లేదని ఇసుక కోసం వచ్చిన వినియోగదారులను అడగగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక కొనుగోలు చేస్తున్నామని వినియోగదారులు తెలియజేశారన్నారు అధిక ధరలకు ఇసుక విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా విధులు నిర్వహించండి



**శిరివెళ్ల అక్టోబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్** మాజీ సర్పంచ్ శిరిగిరి రాంభూపాల్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ప్రజా క్షేమం కోరీ ఆశయానికి అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా విధులు నిర్వహించాలని కామినేని పల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. కామినేని పల్లె గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి భూ రీ సర్వే పై గ్రామ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని రైతులకు హక్కుదారులకు సమస్యలు ఎదురయ్యే విధంగా రీ సర్వే సిబ్బంది అధికారులు విధులు నిర్వహించారని అన్నారు. తమ గ్రామానికి సంబంధించి ఆర్ ఓ ఆర్ రికార్డులో 1 వ సర్వే నెంబర్ నుండి 51వ సర్వే నెంబర్ వరకు పేజీలు లేకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. స్థానిక రీ సర్వే టీం లో ఉన్నటువంటి కొందరు విలేజ్ సర్వేయర్లు రైతులకు సమాచారం ఇవ్వకుండానే పొలాల వద్దకు వెళ్లి సర్వే చేశారని తద్వారా విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు వచ్చాయని మరికొందరి రైతులవి రీ సర్వే రికార్డులలో పొందుపరచమని గత 20 రోజుల నుండి అడుగుతున్నప్పటికీ స్పందించడం లేదని అన్నారు. గత 15 రోజుల క్రితం ఆర్ ఓ ఆర్ రికార్డు చూపించి తమ పెద్దల పేర్లను విస్తీర్ణాన్ని చదివారని నిన్నటి దినం మంగళవారం నుండి ఆ పేజీ మాయం అయ్యిందని కామినేని పల్లె మాజీ ఉపసర్పంచ్ లక్క అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి చెందినటువంటి ఆర్ఓఆర్ రెవెన్యూ రికార్డులలో పేజీలు మాయం చేసిన సంఘటనపై అధికారులు తక్షణమే విచారణ జరపాలని అన్నారు. రెండు రోజులుగా ఆర్ఓఆర్ రికార్డుల పట్ల కామినేని పల్లె గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే అధికారులకు చీమకుట్టినట్లయినా లేదని నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ లక్క ఆనందరావు పేర్కొన్నారు. ఆర్ ఓ ఆర్ రికార్డులలో పేజీలు మాయమైన సంఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారికి చెడ్డపేరు వచ్చే విధంగా రైతులలో గందరగోళం సృష్టిస్తే సంబంధిత అధికారుల వైఖరిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని సిరిగిరి రాంభూపాల్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలియ జేశారు.

# ప్రతి ఇంటికి జీఎస్టీ 2.0 ఫలాలు అందాలి...

- జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశాభివృద్ధికి బాటలు..!
- కేంద్రం మన కోసం తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలు జీఎస్టీ 2.0...!
- ప్రజలు నిత్యం ఉపయోగించే అన్నివస్తువులపై తగ్గిన రేట్లు...!
- ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు సారథ్యంలో నెలరోజులు అవగాహన కార్యక్రమాలు..!
- సామాన్యులకు జీఎస్టీ 2.0తో ఎంతో ప్రయోజనం...!
- మీ పరిధిలో ప్రతి ఒక్కరికీ జీఎస్టీపై అవగాహన కల్పించండి...!
- 16న కర్నూలులో జీఎస్టీపై ప్రధాని మోడీ సభ




**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి న్యూస్)** కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రతి ఇంట్లో దీపావళి కాంతులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు, వ్యాపారులకు కలిగే మేలును ఆయన వివరించారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి.. జీఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా 'వుయ్ సపోర్ట్ జీఎస్టీ' అనే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు ఆదేశాలతో జీఎస్టీ పై ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం జీఎస్టీపై దాదాపు 500 సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. 2017లో నాలుగు స్లాబులతో జీఎస్టీని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. దాన్ని మరింత సులభతరం చేస్తూ రెండు స్లాబులతో 2.0 ను ప్రవేశపెట్టిందన్నారు. పేదలకు మరింత లబ్ధి చేకూరేలా తీసుకున్న నిర్ణయంతో దేశప్రజలకు దాదాపు 2 లక్షల కోట్ల మేర లబ్ధి కలుగుతుందని చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వానికి 8,000 కోట్ల రూపాయల మేర నష్టం కలుగుతున్నా.. ప్రజా సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు జీఎస్టీని ప్రోత్సహిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయం, చేతివృత్తులు, పర్యాటకం, ఆరోగ్యరంగం వంటి అన్ని కీలక రంగాలు దీనితో లాభపడుతున్నాయని వివరించారు. జీఎస్టీ 2.0పై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీ వేమిరెడ్డి సూచించారు. ఇది ప్రతి ఒక్కరితో ముడిపడిన కార్యక్రమమని, ఇందులో ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. ఎవరి పరిధిలో వారు.. వీలైనంత మందికి జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరు మరో 10 మందికి అవగాహన కల్పిస్తే.. వారు మరికొందరికి అవగాహన కల్పించేలా చూడాలన్నారు. తమకు అందుతున్న మేలును వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. గతంలో ఆరోగ్య, జీవిత బీమా మీద 18% ఉంటే ఇప్పుడు నుంచి పూర్తిగా తొలగించారని, ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్‌ష్యూరెన్స్ తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ మందులు, ఇతర అత్యవసర మందులపై జీఎస్టీ ఇప్పుడు పూర్తిగా తొలగించడంతో ప్రజలకు మరింత అందుబాటులో ఉంటున్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఈ సంస్కరణలను స్వాగతిస్తూ, రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీఎస్టీ అంశంపై ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలులో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు.జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. తమ ఆహ్వానం మేరకు అడిగిన వెంటనే జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమానికి హాజరైన ఎంపీ వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ఎంపీ అందించిన సహాయ సహకారాలను కొడియాడారు. జీఎస్టీ 2.0పై ఇప్పటికే క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు దశల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. జీఎస్టీ వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే తమ శాఖ తరఫున రేట్ల బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇందులో ప్రజలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రంగాలవారీగా జీఎస్టీ లబ్ధిని ఆయన సభ ముందుంచారు. కార్యక్రమంలో జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణమోహన్, మదీన వాచ్ అధినేత ఇంతియాజ్, ఏసీసీ రాష్ట్ర అధ్యక్షులు రంగయ్యనాయుడు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి సామాగ్రి తయారీకి అమ్మకానికి అనుమతులు తప్పనిసరి



**తాళ్లపూడి ,అక్టోబర్ 8 ,ప్రజాజ్యోతి న్యూస్** దీపావళి సామాగ్రి అమ్మాలన్న తయారు చేయాలన్న ముందు అనుమతులు తప్పనిసరి ఎటువంటి అనుమతులు లేకుండా దీపావళి సామాగ్రి అమ్మడానికి కానీ మరి ఇతర కారణము వలన గాని నిల్వ చేసినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరముగా కఠిన చర్యలు తీసుకోబడునని తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు. మండలంలోని ప్రజలు ఎవరైనా సరే వారి చుట్టుపక్కల ప్రదేశాలలో దీపావళి సామాగ్రి ఉన్నట్లయితే వాటి యొక్క వివరములు పోలీస్ శాఖకు తెలియపరచవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు

## టీడీపీ పార్టీ చాగలమర్రి టౌన్ ఉపాధ్యక్షుడుగా కామిశెట్టి రమేష్ నియామకం........



**చాగలమర్రి , అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గ యం.ఎల్. ఎ భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఆర్యవైశ్య సోదరుడు కామిశెట్టి రమేష్ కు టౌన్ ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు టీడీపీ పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ టీడీపీ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరేలా కీలక పదవులు ఇచ్చి బాధ్యతలు ఇస్తారని తెలిపారు.టీడీపీ పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి , భూమా భార్గవ్ రామ్, చాగలమర్రి పట్టణం రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా లకు కామిశెట్టి రమేష్ మరియు కామిశెట్టి మధుసూధన్ రావు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా,కామిశెట్టి రమేష్ , కామిశెట్టి మధుసూధన్ రావు , పార్లమెంట్ బిసి సంఘం స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , పార్టీ అభిమానులు , పార్టీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.


## సంబేపల్లి ట్రాక్టర్ ప్రమాదంలో రైతు మృతి





**సంబేపల్లి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి గ్రామం అడివికమ్మపల్లి కి చెందిన నల్లపోతుల జనార్ధన (45) దుర్ఘటనలో మృతి చెందాడు. బుధవారం ఉదయం తన ట్రాక్టర్‌తో పొలంలో దున్నుతుండగా మిల్లర్ రిపేరు చేసేటప్పుడు ట్రాక్టర్ ముందుకు సాగి, మిల్లర్ కిందపడడంతో తీవ్ర గాయాలపాలై చనిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే రాయచోటి ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మృతిగా ప్రకటించారు. ఈ ఘటన పై సంబేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముదునూరి ప్రసాదరాజు కుమారుడు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి



**పశ్చిమగోదావరి జిల్లా అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** భీమవరంలో జరుగుతున్న పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు,నరసాపురం నియోజకవర్గ ఇంచార్జి ముదునూరి ప్రసాద్ రాజు కుమారుడు కృష్ణంరాజు వివాహ వేడుకకి రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తో కలిసి నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు,రామచంద్రపురం నియోజవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఉన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిని హెలిప్యాడ్ వద్ద వైసీపీ శ్రేణులతో కలిసి మురళీ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు.

## జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం సాంకేతిక నివేదిక



**రాయచోటి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో బుధవారం "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" శీర్షికతో జీఎస్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్య ఉద్దేశ్యం, జిఎస్టి నిర్వహణా సూత్రాలు, పన్ను నిర్మాణాలు, వ్యాపార పర్యావరణంపై ప్రభావం తెలియజేయడం. రాయచోటి సర్కిల్ స్టేట్ టాక్స్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కుమారి షేక్ సుమయ జీఎస్టీ సాంకేతిక, పరిపాలనా అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్ చెన్న కేశవ ప్రసాద్ మార్గదర్శకత్వంలో, ఈ ఈఈ విభాగాధిపతి ఎన్. ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో, మధు సుధన్ రెడ్డి సమన్వయంతో, బోధకులు, సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. సెషన్ అంత్యలో ఇంటరాక్టివ్ చర్చలో జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఫైలింగ్, సమ్మతి యంత్రాంగాలపై సందేహాలు నివృత్తి చేయబడ్డాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com